తెలుగు దినపత్రిక
ప్రభాత
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 102
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
శనివారం, 28-10-2023

విలేకర్లు కావలెను
జయభేరి దినపత్రిక,
జయభేరి ఛానల్ లో
నిఖార్సైన జర్నలిస్టులుగా
నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా ?
మీ కలాలకు పదును పెట్టండి....
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com
9391 544 889 call me

## జయభేరి అక్షర తూటా



బలప్రదర్శన కోసం ప్రదర్శన కోసం
ఎన్నికలు జరగకూడదు..
ప్రజాస్వామ్యం నిలబడటానికి
ఎన్నికలు జరగాలి..

స్వార్థ రాజకీయాల కోసం ఎన్నికల్లో నిలబడకూడదు..
ప్రజల కష్టాన్ని అర్థం చేసుకున్నవాడు ఎన్నికల్లో నిలబడాలి..

అక్షరాల్లో దాగిన సత్యాలు నిరంతర
జీవన క్రమంలో కనుమరుగవుతున్నాయి..

ఎన్నికలలో గెలవాలంటే ఎంతకైనా
తెగిస్తున్న నాయకులను చూస్తే
ప్రజాస్వామ్యం పక్కన నవ్వుతుంది...

ఛీ దీనమ్మ రాజకీయం..
అనుకొని ఓటు వేయకుండా చదువుకున్నవారే
ఎక్కువగా అశ్రద్ధ చూపిస్తున్నారట...
మరి మీరు ఓటేస్తారా !? లేదంటే.. మం..స్తారో
మీ ఇష్టం...

...బాలు, జర్నలిస్ట్

మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889

'జయభేరి' కౌంటర్ విత్ కడారి కామెంట్స్ ... 2 లో



# వ్యవస్థీకృత నేరాలను అదుపు చేయాలి

## పీడిత ప్రజలకు అండగా నిలబడాలి

## - కేంద్ర హోం మంత్రి అమిత్ షా



**హైదరాబాద్**

హైదరాబాద్లోని నేషనల్ పోలీస్ అకాడమీలో 75వ బ్యాచ్ ఐపీఎస్ల పాసింగ్ అవుట్ పరేడ్ శుక్రవారం జరిగింది. ఈ ఐపీఎస్ ప్రొబేషనర్ల 75వ బ్యాచ్ పాసింగ్అవుట్ పరేడ్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ 75వ బ్యాచ్ ఐపిఎస్ శిక్షణలో 33 మంది మహిళా ఐపిఎస్ లు ఉండడం గర్వకారణం, సంతోషంగా ఉంది. దేశానికి సేవ అందించడంలో ఐపీఎస్ లు శక్తి వంచన లేకుండా కృషి చేయాలి. పీడిత ప్రజల అభ్యున్నతి, వారి భద్రత కోసం ఐపీఎస్ లు నిబద్ధతతో కృషి చేయాలని అన్నారు. వివిధ రకాల వ్యవస్థీకృత నేరాలు సవాళ్లు విసురుతున్నాయి. సైబర్ నేరాల అదుపు, నేరగాళ్లకు చెక్ పెట్టడంలోనూ టెక్నాలజీ పై ఐపీఎస్ లు దృష్టిసారించాలి. హవాలా, నకిలీ నోట్ల కట్టడికి మరింత పటిష్టంగా పోరాడాలి.భవిష్యత్ లో ఎదురయ్యే ఎన్నో సవాళ్ళను ఐపీఎస్ లు అలవోకగా ఎదుర్కోవాలి. సైబర్ క్రైమ్, క్రిప్టో కరెన్సీ, హవాలా, నకిలీ నోట్లు, నార్కోటిక్స్, ఇంటర్ స్టేట్ గ్యాంగ్, చార్జిషీట్ ఫైల్, ఫోరెన్సిక్ సైన్స్ ఇలా అన్ని అంశాలపై ఐపిఎస్ లు పట్టు సాధించాలని సూచించారు. న్యాయ వ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా క్రిమినల్ జస్టిస్ పై దృష్టి కేంద్రీకరించాలి. అంతిమంగా ఐపీఎస్ లు ప్రజల భద్రత అందించడంలో మనసులు గెలవాలి. ఈ 25 ఏళ్లు (అమృత్కాల్) మన తీర్మానాన్ని విజయవంతం చేయాలి. ప్రధాని మోదీ గారి నేతృత్వంలో అన్ని రంగాల్లో దేశం ముందుకెళ్తోంది. ఆంగ్లేయుల కాలం నాటి 3 చట్టాలను మార్చాల్సి ఉంది. సీఆర్పీసీ, ఐపీసీ, ఎవిడెన్స్ చట్టాల్లో మార్పులు చేయాల్సి ఉంది. మూడు చట్టాల్లో మార్పులు చేసి ప్రభుత్వం పార్లమెంట్ ముందు ఉంచింది. త్వరలో నేర చట్టాల బిల్లు ఆమోదం పొందుతుంది. ప్రజల అధికారాలను సురక్షితంగా ఉంచడం కొత్త చట్టాల ఉద్దేశం. కొత్త చట్టాల ఆధారంగా అధికారులు ప్రజలకు రక్షణ కల్పించాలని అన్నారు.

# గగన్ యాన్ కు 90 బిలియన్ల ఖర్చు



**బెంగళూరు, అక్టోబరు 27**

ఇస్రో గగన్యాన్ మిషన్ విజయవంతంగా పూర్తైంది. ఆస్ట్రోనాట్ లను స్పేస్లోకి పంపించడంలో కీలకమైన సీఈఎస్ ని టెస్ట్ చేసేందుకు ఈ ప్రయోగం చేపట్టిన ఇస్రో...సక్సెస్ అయింది. క్రూ ఎస్కేప్ సిస్టమ్ పైనే ప్రధానంగా దృష్టి పెట్టింది. ఆస్ట్రోనాట్ లను సురక్షితంగా ల్యాండ్ చేసే ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఇది. క్రూ మాడ్యూల్ గాల్లో ఉన్నప్పుడు క్రూ ఎస్కేప్ సిస్టమ్ యాక్టివేట్ అవుతుంది. ఆ సమయంలో ఫ్లైట్ కండీషన్ ఏంటో తెలుసుకునేందుకు ఇస్రోకి వీలవుతుంది. క్రూ మాడ్యూల్ నుంచి క్రూ ఎస్కేప్ సిస్టమ్ విజయవంతంగా విడిపోతుందా లేదా అన్నది పరీక్షిస్తారు. ప్రస్తుతం చేసింది కూడా అదే. భవిష్యత్లోనూ మరిన్ని టెస్ట్ లు చేసేందుకు ప్లాన్ చేసుకుంది ఇస్రో. Mach Number 1.2 వద్ద TV D1 మిషన్ అబార్ట్ అయ్యేలా సెట్ చేసింది. గగన్మిషన్తో ద్వారా ఇస్రో ముగ్గురు వ్యోమగాముల్ని స్పేస్లోకి మిగతా 2 లో



# వ్యూహాలు మారుస్తున్న గులాబీ బాస్

**హైదరాబాద్, అక్టోబరు 27 :**

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం.. తెలంగాణలో ఆ పార్టీ ఊపునకు ఓ కారణమైంది. కొద్ది రోజుల్లోనే చేరికలు పెరిగి 'హస్తం' పార్టీకి మంచి మైలేజ్ వచ్చింది. కర్ణాటక ఫలితాల వరకూ బీజేపీయే తమ టార్గెట్ అన్న బీఆర్ఎస్కు ఆ తర్వాత నుంచి కాంగ్రెస్ ప్రధాన ప్రత్యర్థిగా మారింది. సీఎం మొదలు మంత్రులు, గులాబీ నేతల వరకు అందరికీ ఆ పార్టీనే టార్గెట్గా మారింది. కాంగ్రెస్ సిక్స్ గ్యారంటీస్ ప్రకటన తర్వాత ఆ గుబులు మరింతగా పెరిగింది. ఇటీవల స్వయంగా మంత్రి కేటీఆర్ కూడా 'మా ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్సే' అని స్పష్టం చేశారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతం పేరుతో విచ్ఛిన్న రాజకీయాలు చేస్తున్నదని, ప్రధాని మోడీ అసమర్థుడని, ప్రభుత్వరంగ సంస్థల్నిప్రైవేటుపరం చేస్తూ దేశ సంపదను అదానీ లాంటి సన్నిహితులకు కట్టబెడుతున్నారంటూ ఘాటు వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ వైఖరిలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల తర్వాత మార్పు వచ్చింది. మోడీ ప్లస్ అదానీ కలిసి మోదానీ అని కేటీఆర్ వ్యాఖ్యలు చేసినా ఇప్పుడు బీజేపీ పట్ల 'లైట్ తీసుకో' అనే పాలసీ అమలవుతున్నది. ప్రస్తుత రాష్ట్ర రాజకీయ పరిస్థితుల్లో బీజేపీ ప్రభావం చూపే రాజకీయ ప్రత్యర్థి అనే అభిప్రాయం బీఆర్ఎస్ నేతల్లోనూ లేదు. ఆ పార్టీ అభ్యర్థులు బరిలో ఉన్నా విజయావకాశాలను ప్రభావితం చేసేంత ప్రమాదమేమీ లేదనే భావనతో నేతలు ఉన్నారు.సోనియా ప్రకటించిన సిక్స్ గ్యారంటీస్ ప్రజల్లో విస్తృతంగా వెళ్లాయని, కొత్త కాన్ఫిడెన్సు కలిగించిందని రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ నేతలు ధీమాతో ఉన్నారు. ప్రజల్లో జనరల్గానే ఓపెన్ టాక్ జరుగుతున్నదని, ఇది పబ్లిక్ మూడ్గా ఎస్టాబ్లిష్ అయిందని, తమ పార్టీ గెలుపునకు ఇవి తారకమంత్రాలుగా పని చేస్తాయన్నది వారి విశ్వాసం. రాహుల్గాంధీ ఇటీవల మూడు రోజుల పాటు రాష్ట్రంలో నిర్వహించిన బస్సు యాత్రలోనూ ఈ గ్యారంటీస్ గురించే ప్రజలకు వివరించారు. ఇవి ఎంత లోతుగా ప్రజల్లోకి వెళ్తే అంత ఫలితం వస్తుందనేది కాంగ్రెస్ అభిప్రాయం. దీనికి బలం చేకూర్చే విధంగా కర్ణాటకలో ఇచ్చిన ఫైవ్ గ్యారంటీస్ అమలును జనానికి అర్థం చేయిస్తున్నారుకాంగ్రెస్కు కౌంటర్ ఇవ్వకపోతే గ్రౌండ్లో పార్టీ దెబ్బతింటుందన్న ఉద్దేశంతో బీఆర్ఎస్ కౌంటర్ స్ట్రాటెజీ అమలు చేస్తున్నది. 'వారెంటీ లేని పార్టీ ఇచ్చే గ్యారంటీలకు విలువేముంది.. 50 ఏండ్లు రాష్ట్రాన్ని పాలించిన ఆ పార్టీ చిత్తశుద్ధి ప్రజలకు తెలియదా.. ఇంతకాలం ఇలాంటి హామీలు ఎందుకు అమలు చేయలేదు.. మూడు గంటల కరెంటు చాలు అన్న వాళ్లను గెలిపిస్తే రాష్ట్ర ప్రగతి గాడి తప్పుతుంది.. పదేళ్ల పాలనలో కేసీఆర్ మార్గదర్శకత్వంలో అన్ని సెక్షన్ల ప్రజలకు సంక్షేమం అందుతున్నది'.. అనే అంశాలను గులాబీ నేతలు ప్రస్తావిస్తున్నారు. కాంగ్రెస్ ఇచ్చే గ్యారంటీలు అమలు కావు అనడానికి ఇప్పుడు ఆ రాష్ట్రంలో విద్యుత్ కోతలే నిదర్శనమంటూ తాజా పరిస్థితిని స్టేట్మెంట్లు, వీడియో రూపంలో సోషల్ మీడియా ద్వారా మిగతా 2 లో

# ఈ ఏడాది ప్రపంచకప్ మనదే..

## అసలు కారణం చెప్పేసిన ధోనీ..



**న్యూఢిల్లీ :**

భారత జట్టు నాయకత్వంలో ఈ ఏడాది ప్రపంచకప్ జరుగుతోంది. రోహిత్ శర్మ నేతృత్వంలోని భారత జట్టు ప్రయాణం అద్భుతంగా ఉంది. ఆడిన అన్ని మ్యాచ్లలో విజయం సాధించిన ఏకైక జట్టుగా టీమిండియా నిలిచింది. ఇప్పటి వరకు ఏ జట్టు నుంచి భారత జట్టు ఓటమి చవిచూడలేదు. ఇలాంటి పరిస్థితుల్లో భారత జట్టు తన తదుపరి మ్యాచ్ని 29న డిఫెండింగ్ ఛాంపియన్తో పాటు ఈ ప్రపంచకప్లో బలహీనంగా కనిపిస్తున్న ఇంగ్లండ్తో ఆడాల్సి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ మ్యాచ్లో 2011లో భారత జట్టును ఛాంపియన్గా నిలిపిన దిగ్గజ ఆటగాడు మహేంద్ర సింగ్ ధోనీ.. ప్రపంచకప్ విజేతపై జోస్యం చెప్పుకొచ్చాడు. ప్రస్తుత ప్రపంచకప్ సీజన్లో భారత జట్టు అద్భుత ప్రదర్శన చేసింది. రోహిత్ శర్మ నాయకత్వంలో టీమ్ ఇండియా దూసుకుపోతోంది. ఆస్ట్రేలియాను ఓడించి భారీ టోర్నమెంట్ను ప్రారంభించిన భారత జట్టు, ఆ తర్వాత మిగతా 2 లో

# బైక్ దొంగని పట్టుకున్న ట్రాఫిక్ సిబ్బంది



## అభినందించిన రాచకొండ సీపీ డిఎస్ చౌహాన్

బైక్ దొంగతనాలు చేస్తున్న వ్యక్తిని చాకచక్యంగా పట్టుకున్న కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మల్లయ్య, హోమ్ గార్డులు సుదర్శన్, కృష్ణలను రాచకొండ పోలీస్ కమిషనర్ డి ఎస్ చౌహాన్ ఐపిఎస్ గారు నేరెడ్మెట్ లోని తన కార్యాలయంలో అభినందించారు. వివరాలలోకి వెళితే, గురువారం నాడు కుషాయిగూడ ట్రాఫిక్ పీఎస్కి చెందిన ఎస్ఐ మల్లయ్య హోం గార్డులు సుదర్శన్, కృష్ణలతో మిగతా 2 లో

# సీఎం జగన్ను పొగడ్తలతో ముంచెత్తిన సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ



అరెస్టు చేసిన వారే పొగిడితే అందులో ఉండే మజా వేరే చెప్పక్కర్లేదు. సీఎం జగన్ను పొగడ్తలతో ముంచెత్తారు సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ.. శ్రీశైలంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న లక్ష్మీనారాయణ జగన్ పాలనపై ప్రశంసలు కురిపించారు..విద్య, వైద్య రంగాల్లో మంచి చేసేవారికి మంచి ఫలితం ఉంటుందన్న లక్ష్మీనారాయణ నాడునేడు, జగనన్న ఆరోగ్య సురక్ష పథకాలను ప్రశంసించారు. విమర్శలు చేసిన వారే తెగ పొగిడితే ఆ కిక్కే వేరు. అలాంటిది అరెస్టు చేసిన వారే పొగిడితే అందులో ఉండే మజా వేరే చెప్పక్కర్లేదు. సీఎం జగన్ను పొగడ్తలతో ముంచెత్తారు సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ.. శ్రీశైలంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న లక్ష్మీనారాయణ జగన్ పాలనపై ప్రశంసలు కురిపించారు..విద్య, వైద్య రంగాల్లో మంచి చేసేవారికి మంచి ఫలితం ఉంటుందన్న లక్ష్మీనారాయణ నాడునేడు, జగనన్న ఆరోగ్య సురక్ష పథకాలను ప్రశంసించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనను అభినందిస్తూ ప్రశంసల జల్లు కురిపించారు సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ. తాను చదువుకున్న పాఠశాల పూర్వ విద్యార్థుల మిగతా 2 లో

# లంచం కోసం కక్కుర్తి

**ఎసిబి అధికారులకు పట్టుబడిన జూనియర్ అసిస్టెంట్. ఆ కార్యాలయంలో అడుగుపెడితే లంచం లేనిదే పనులు కావంటున్న ప్రజలు.. పెద్ద చేపపట్టుబడింటే బాగుండేదని భాదితులు ఆరోపణ. ఎసిబి కి పట్టుబడిన జూనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్ రెడ్డి.**

2 లో




2 లో

# సెంటి మెంట్ కాకుండా.. అభివృద్ధే అజెండా

**తెలంగాణ రాజకీయం అంటే టీఆర్ఎస్.. టీఆర్ఎస్ అంటే కేసీఆర్. కేసీఆర్ పేరు చెప్పినా.. టీఆర్ఎస్ ను గుర్తు చేసుకున్నా అందరికీ గుర్తొచ్చేది తెలంగాణనే.**

# చైనా మాజీ ప్రధాని లీ కియాంగ్ కన్నుమూత



**బీజింగ్, అక్టోబర్ 27 :**

చైనా మాజీ ప్రధాని లీ కియాంగ్ కన్నుమూశారు. ఆయన వయసు 68 ఏళ్లు. గుండెపోటు రావడంతో ఆయన ప్రాణాలు విడిచారు. ఇటీవల జరిగిన పార్టీ సమావేశాల్లో లీని ప్రధాని పదవి నుంచి తప్పిస్తూ అధ్యక్షుడు జీ జిన్పింగ్ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. లీ కియాంగ్ చైనా భవిష్యత్తు అధ్యక్షుడు అవుతారన్న ఊహాగానాలు ఓ దశలో వినిపించాయి. షాంఘైలో రెస్టు తీసుకుంటున్న ఆయనకు గురువారం అకస్మాత్తుగా హార్ట్ అటాక్ వచ్చినట్లు ఆ దేశ మీడియా పేర్కొన్నది. అర్ధరాత్రి ఆయన ప్రాణం విడిచినట్లు మిగతా 2 లో

jayabheridaily.com
ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## గగన్ యాన్ కు 90 బిలియన్‌ల ఖర్చు

పంపాలని లక్ష్యంగా పెట్టుకుంది. 400 కిలోమీటర్ల ఎత్తులోని ఆర్బిట్‌లోకి ఈ ముగ్గురినీ పంపాలనుకుంటోంది. మూడు రోజుల పాటు ఈ మిషన్ కొనసాగుతుంది. ఆ తరవాత వాళ్లను సురక్షితంగా భూమి మీదకి తీసుకురావడంతో ఈ మిషన్ పూర్తవుతుంది. బెంగళూరులోని లో ఈ ఆస్ట్రోనాట్‌స్‌కి శిక్షణ అందించనున్నారు. క్లాస్‌రూమ్ ట్రైనింగ్, ఫిజికల్ ఫిట్‌నెస్ ట్రైనింగ్, సిమ్యులేటర్ ట్రైనింగ్, ఫ్లైట్ సూట్ ట్రైనింగ్ ఇస్తారు. దశల వారీగా ఈ మిషన్‌ని ప్రయోగించనుంది ఇస్రో. ఇప్పటికే తొలి దశ విజయవంతంగా పూర్తైంది. ఈ మిషన్ కోసం 90 బిలియన్‌ల ఖర్చు చేయనుంది ఇస్రో. ఇప్పటికే సోవియట్ యూనియన్, అమెరికా, చైనా స్పేస్‌లో వ్యోమగాములని పంపాయి. గగన్‌యాన్ మిషన్ సక్సెస్ అయితే...ఈ జాబితాలో భారత్ కూడా చేరనుంది. తొలి దశ పూర్తైంది కాబట్టి ఇకపై పూర్తి స్థాయిలో దీన్ని ప్రయోగించేందుకు సిద్ధమవుతోంది ఇస్రో. వచ్చే ఏడాది ఓ హ్యూమనాయిడ్ రోబోని గగన్‌యాన్ స్పేస్ క్రాఫ్ట్ ద్వారా పంపేందుకు ఇస్రో అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఫిమేల్ రోబోకి Vyommitra అనే పేరు కూడా పెట్టింది. 2019లోనే ఈ ఫిమేల్ హ్యూమనాయిడ్‌ని ప్రపంచానికి పరిచయం చేసింది. తొలిసారి 1984లో భారతీయుడైన రాకేశ్ శర్మ రష్యన్ స్పేస్ క్రాఫ్ట్‌లో అంతరిక్షంలోకి వెళ్లాడు. అక్కడ దాదాపు 21 రోజుల 40 నిముషాల పాటు ఉన్నాడు. ఇప్పటికే చంద్రయాన్ 3 మిషన్ సక్సెస్‌తో ప్రపంచవ్యాప్తంగా ఇస్రో పేరు మారుమోగుతోంది. అంతరిక్ష రంగంలో మిగతా దేశాలకు ఏమీ తీసిపోమన్న సందేశాన్ని ఇస్తోంది. అటు కేంద్ర ప్రభుత్వం కూడా స్పేస్ ఇండస్ట్రీకి ప్రోత్సాహం అందిస్తోంది. ఫలితంగా..వరుస పెట్టి కీలకమైన ప్రయోగాలను చేపడుతోంది. అందులో భాగంగానే గగన్‌యాన్‌కి శ్రీకారం చుట్టింది. 2025 నాటికి పూర్తి స్థాయిలో ఓ ఆస్ట్రోనాట్‌ని స్పేస్‌లోకి పంపాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## ఈ ఏడాది ప్రపంచకప్ మనదే..

ఆఫ్ఘనిస్తాన్, పొరుగు దేశం పాకిస్థాన్‌ను ఓడించి మిలియన్ల మంది అభిమానుల హృదయాలను గెలుచుకుంది. ఆ తర్వాత కూడా భారత జట్టు ఆగలేదు.. బంగ్లాదేశ్‌పై, 20 ఏళ్ల తర్వాత న్యూజిలాండ్‌పై ప్రపంచకప్‌లో భారత జట్టు విజయాల కరువును ముగించింది. కాగా, భారత జట్టు ఆటతీరుపై మహేంద్ర సింగ్ ధోనీ ఓ పెద్ద విషయం చెప్పుకొచ్చాడు. భారత జట్టు గ్రేట్ కెప్టెన్లలో ఒకరైన మహేంద్ర సింగ్ ధోనీ ఒక మీడియా సంస్థతో మాట్లాడుతూ ఈ ప్రపంచకప్ సందర్భంగా భారత జట్టు చాలా బ్యాలెన్స్‌గా కనిపిస్తోందని అన్నారు. ఆటగాళ్లందరూ తమ పూర్తి సహకారాన్ని అందిస్తున్నారు. అంతా బాగానే ఉంది. భారత జట్టు విజయావకాశాలపై ధోనీ మాట్లాడుతూ, ఇంతకు మించి నేను ఏమీ చెప్పలేనని, తెలివైన వ్యక్తికి సూచన సరిపోతుందని ప్రకటించాడు. ధోనీ సంజ్ఞల ద్వారా భారత జట్టును పటిష్టంగా తీర్చిదిద్దాడు. మహేంద్ర సింగ్ ధోనీ సారథ్యంలో భారత జట్టు తన చివరి ప్రపంచకప్‌ను గెలుచుకున్న సంగతి తెలిసిందే. అప్పటి నుంచి భారత జట్టు విజయం సాధించలేకపోయింది. 2011 నుంచి 2019 వరకు ప్రపంచ కప్ గురించి మాట్లాడినట్లయితే, ప్రపంచ కప్ జరిగిన దేశంలోనే సొంత జట్లు ప్రపంచ కప్‌ను దక్కించుకున్నాయి. భారత్ చివరిసారిగా 2011లో ప్రపంచకప్ గెలిచింది. ఆ ప్రపంచకప్ కూడా భారత గడ్డపైనే జరిగింది. అందుకే ఈ ప్రపంచకప్‌లో భారత జట్టును మొదటి నుంచి ఫేవరెట్‌గా పరిగణిస్తున్నారు.

## చైనా మాజీ ప్రధాని లీ కియాంగ్ కన్నుమూత

మీడియా వెల్లడించింది. జిన్‌పింగ్ సర్కారులోనే ఆయన పదేళ్లు ప్రధానిగా చేశారు. ఈ ఏడాది ఆరంభంలో లీ కియాంగ్‌ను ప్రధాని పదవి నుంచి తప్పించారు. జీ జిన్‌పింగ్ గ్రూపుతో లీ సంబంధాలు బలహీనపడడం వల్లే ఆయన్ను ఆ పదవి నుంచి తొలగించారు. రిటైర్ అయ్యే వరకు చైనీస్ కమ్యూనిస్టు పార్టీలో ఆయన రెండవ శక్తివంతమైన నేతగా కొనసాగారు. ఈ జనరేషన్‌కు చెందిన స్మార్ట్ రాజకీయవేత్తగా ఆయనకు గుర్తింపు ఉన్నది.లీ కియాంగ్ మృతి పట్ల చైనీయులు షాక్ వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో ఆయన మృతి పట్ల సంతాపం తెలిపారు. లీ కియాంగ్ చాలా చిన్న ఫ్యామిలీ నుంచి వచచారు. ఆయన ఓ స్థానిక అధికారి ఇంట్లో జన్మించారు. 1955లో అనుహువై ప్రావిన్సులోని డింగ్‌యువాన్ కౌంటీలో పుట్టారు. అన్ని దశల్లో ఆయన పనిచేశారు. చాలా చిన్న వయసులోనే గవర్నర్‌గా ఎదిగారు. పోలిట్ బ్యూరో స్టాండింగ్ కమిటీలో కూడా ఆయన చిన్నవయసులోనే చేరారు. మాజీ దేశాధ్యక్షుడు హు జింటావో స్థాయికి లీ కియాంగ్ చేరుకుంటారని ఓ దశలో ఊహాగానాలు వినిపించాయి.హు జింటావో అండదండలు లీ కియాంగ్ కు ఉన్నాయన్న అభిప్రాయాలు వ్యక్తం అయ్యేయి. అయితే ఈ ఏడాది మార్చిలో ఆయన పార్టీ నుంచి తొలిగే వరకు పొలిట్ బ్యూరో స్టాండింగ్ కమిటీలో సభ్యుడిగా ఉన్నారు. ఆర్థిక విధానాల్లో లీ కియాంగ్ నిర్ణయాలు చాలా సూక్ష్మంగా ఉండేవి. సంపన్నులు, పేదల మధ్య గ్యాప్‌ను తొలగించేందుకు ప్రయత్నించారు. ప్రతి ఒక్కరికీ హౌజింగ్ సౌకర్యాన్ని కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వాన్ని నడిపారు.

## బైక్ దొంగని పట్టుకున్న ట్రాఫిక్ సిబ్బంది

కలసి ఇసిఐఎల్ x రోడ్డులో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, తాళ్లూరి నుండి ఇసిఐఎల్‌కి వస్తున్న ఒక వ్యక్తి హెల్మెట్ మరియు నంబర్ ప్లేట్ సరిగ్గా లేకుండా రావడం గమనించిన సిబ్బంది ఆ వాహనాన్ని ఆపి వాహనం మరియు యజమాని వివరాల గురించి ఆరా తీశారు, అతను వాహనం గురించి ఎలాంటి వివరాలను వెల్లడించలేదు. అనుమానాస్పదంగా ఉన్నందున ఎస్‌ఐ మల్లయ్య విచారించగా, బైక్ రైడర్ వారం రోజుల క్రితం నాగారం టి జంక్షన్ సమీపంలో వాహనాన్ని దొంగిలించాడని మరియు అతని పేరు చోటోలు విజయ్ అని వెల్లడించాడు. అతను గతంలో 15 కేసులలో పాల్గొన్నట్లు ఒప్పుకున్నాడు, అందులో ఆటోమొబైల్ దొంగతనాలు, ఒక ల్యాప్‌టాప్ దొంగతనం కేసు, కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక గంజాయి కేసు మరియు కుషాయిగూడ పీఎస్‌లో కూడా సస్పెక్ట్ షీట్ కూడా ఉన్నట్లు తెలిసింది. తదుపరి చర్యల నిమిత్తం నిందితుడిని దొంగతనం వాహనంతో పాటు కీసర పోలీస్ స్టేషన్‌కు అప్పగించడం జరిగింది.

## వ్యూహాలు మారుస్తున్న గులాబీ బాస్

ప్రజల్లోకి తీసుకెళ్తున్నది.పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పట్ల ప్రజల్లో వివిధ కారణాలతో నెలకొన్న యాంటీ ఇన్‌కంబెన్సీ ఏం ముప్పు తెస్తుందోనని బీఆర్ఎస్ గుబులు పడుతున్నది. అనివార్యంగా అది కాంగ్రెస్‌కు అడ్వాంటేజ్‌గా మారుతుందేమోననే అనుమానిస్తున్నది. ఏ పరిస్థితినీ చేజార్చుకోవద్దని భావిస్తున్నది. సొంత పార్టీ బలపడాలంటే ప్రత్యర్థి పార్టీని బలహీనం చేసే పాలసీని ఎంచుకున్నది. బీజేపీకి ఎలాగూ రాష్ట్రంలో రాజకీయంగా పోటీ ఇచ్చేంత సామర్థ్యం లేదన్న అంచనాతో కాంగ్రెస్‌ను తక్కువ అంచనా వేయొద్దని బీఆర్ఎస్ భావిస్తున్నది. గతంలో వంద జాకీలు పెట్టినా లేవదు.. ముసలి పార్టు.. అది కాంగ్రెస్ కాదు.. స్కాంగ్రెస్.. ఇలా అనేక కామెంట్లతో పాటు రాష్ట్ర పార్టీ హెడ్‌గా ఉన్న రేవంత్‌రెడ్డినీ వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నది. ఓటుకు నోటులో అడ్డంగా దొరికిన దొంగ.. ఇప్పుడు టికెట్లను అమ్ముకునేవాడు రేపు అధికారంలోకి వస్తే రాష్ట్రాన్నే అమ్మేస్తాడు.. ఆర్ఎస్ఎస్ మూలాలు ఉన్న వ్యక్తి చివరకు బీజేపీలోకే వెళ్తాడు.. ఇలాంటి కామెంట్లనూ గులాబీ నేతలు ఎంచుకున్నారు. కాంగ్రెస్‌ను ఎంతగా బద్నాం చేయగలిగితే ప్రత్యర్థిగా దాని స్థానాన్ని అంతగా వీక్ చేయొచ్చన్నది గులాబీ పార్టీ వ్యూహం.అధికారంలోకి రాకుండా కాంగ్రెస్‌ను నిలువరించాలన్నది బీఆర్ఎస్ వ్యూహమైతే.. మూడోసారి పవర్‌లోకి రాకుండా కల్వకుంట్ల ఫ్యామిలీని ఇంటికి సాగనంపాలన్నది హస్తం పార్టీ ఆలోచన. ఎన్నికల సర్వే (ఒపీనియన్ పోల్) అంచనా ఫలితాల్లోనూ ఇవి పోటీ పడుతున్నాయి. ప్రజల మైండ్‌ను సెట్ చేయడంలో ఈ ఫలితాలు ప్రభావం చూపుతాయన్న ఉద్దేశంతో రకరకాల ప్రైవేటు సంస్థలను లోపాయకారీగా వాడుకుంటున్నాయి. ఈ రెండు పార్టీల వ్యూహ ప్రతివ్యూహాల్లో ఎవరిది పైచేయి అవుతుంది.. మూడో పార్టీగా ఎన్నికల బరిలో ఉన్న బీజేపీ ఏ మేరకు ఓట్లు చీలుస్తుంది.. అది ఏ పార్టీకి చేటు తెస్తుంది.. ఏ పార్టీకి లబ్ధి చేకూరుస్తుంది.. అన్నది రానున్న కాలంలో తేలనున్నది.

# మీకు మీరే.. మాకు మేమే.!?

- మైనంపల్లి vs మర్రి రాజశేఖర్ రెడ్డి
- బీఆర్ఎస్ నేతలు మూకుమ్మడిగా రాజీనామా పర్వం..
- గులాబీల దెబ్బకు ముచ్చెమటలు పడుతున్న మైనంపల్లి...
- 'జయభేరి' కౌంటర్ విత్ కడారి కామెంట్

✍ జయభేరి, మల్కాజ్గిరి :

**మల్కాజ్గిరి లో రాజకీయ పోరు రసవత్తరంగా సాగనున్న నేపథ్యంలో మల్కాజ్గిరి లోని ప్రజలు ఎటువైపు మొగ్గు చూపుతారు అనే సందేహం ఇప్పుడు అందరిని ఆలోచింపచేస్తోంది... వాస్తవానికి మైనంపల్లి అక్కడ ఎమ్మెల్యేగా పనిచేసి తన కొడుక్కి టికెట్ ఇవ్వకపోవడంతో ఇక్కడ డి అంటే డి అనే పోటీకి సిద్ధ పడ్డారు..**

నిజానికి మైనం పెల్లికి ఇక్కడ ఎదురు లేదు కానీ ఆయనపై అనేక ఆరోపణలు..ఇప్పుడు గట్టిగావినపడుతున్నాయి.. సమస్య ఎక్కడుంటే నేనక్కడుంటా అని పరిగెత్తే మైనం పెల్లి కి అధికారం కోసం ఎందుకు పాకులాడుతున్నాడు... ఎలాగూ తనకు ఎమ్మెల్యే పదవి అనుభవిస్తున్నప్పటికీ తన కొడుకుకు కూడా ఎమ్మెల్యే పదవిని కట్టబెట్టడానికి ఎందుకు తహతహలాడుతున్నాడు..అనే వాదన మల్కాజ్గిరి నియోజకవర్గంలో బలంగా వినపడుతోంది..

ఇక ఇది ఇలా ఉంటే తాజాగా బీఆర్ఎస్ కోసమే పని చేస్తాము అంటూ అక్కడ కార్పొరేటర్లు మూకుమ్మడిగా మైనంపల్లికి ఎదురు తిరిగి మాట్లాడడం మైనంపల్లి ఓటమికి దారులు పడుతున్నాయని అనుకోవచ్చు..





ఇన్ని రోజులు అధికార పార్టీలో పదవి అనుభవించి ఇప్పుడు మొఖం చూడకుండా మమ్మల్ని ఇష్ట రీతిగా తిడుతున్నాడు బెదిరిస్తున్నాడు అని కార్పొరేటర్లు మీడియా ముందు చెప్పుకోవడం అంటే మామూలు విషయం కాదు లోలోపల వాళ్ళు ఎంత నలిగి నలిగిపోయారో మనం అర్థం చేసుకోవచ్చు. అందుకే ఖచ్చితంగా అధికార పార్టీలో ఉన్న మర్రి రాజశేఖర్ రెడ్డి కే మా సపోర్ట్ చేస్తామంటూ మూకుమ్మడి రాజీనామాతో మైనంపెల్లి కి ముచ్చెమటలు పడుతున్నాయి..

**మర్రి రాజశేఖర్ రెడ్డి గతంలో ఎంపీగా పోటీ చేసి ఓటమిని అనుభవించినప్పటికీ ఇప్పుడు ఎమ్మెల్యేగా పోటీ చేసి తన జాతకాన్ని పరీక్షించుకోబోతున్నాడు.. మైనంపల్లి వర్సెస్ మర్రి రాజశేఖర్ రెడ్డి అంటే మల్కాజ్గిరి లోనే ప్రజలు అధికార పార్టీ అందజేసిన పథకాలను అనుభవిస్తూ అధికార పార్టీకే ఓటేస్తారా లేదంటే మార్పు కోసమే ఎక్కువ ముగ్గు చూపుతారా అనేది అధికార పార్టీ కార్పొరేటర్లు వేసిన దెబ్బకు అబ్బ అనే లాగున కనిపిస్తోంది..**

అధికార పార్టీలో ఇన్నాళ్లు పనిచేసి ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి గడపకు తీసుకెళ్లిన మైనంపల్లికి మర్రి రాజశేఖర్ రెడ్డి దెబ్బకు బలైపోయే అవకాశాలు కూడా కనిపిస్తున్నయి.

**ప్రజల అంచనాలను ఎవరు లెక్క వేయగలరు.!?**

మర్రి రాజశేఖర్ రెడ్డి స్వయన మంత్రి మల్లారెడ్డి అల్లుడు కావడం మంత్రి మల్లారెడ్డి పై ఉన్న ఆరోపణలు తనపై కూడా రావడం ఇప్పుడు మర్రి రాజశేఖర్ రెడ్డిని ఒకంత కలవరానికి గురిచేస్తుంది.. అధికార పార్టీపై ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో విముఖత ఎదురవుతున్నప్పటికీ మల్కాజిగిరిలోని ప్రజలు ఎక్కువగా బి.ఆర్.ఎస్ పార్టీకే మొగ్గు చూపుతున్నారనే నమ్మకంతో కాబోలు మర్రి రాజశేఖర్ రెడ్డి తనదైన శైలిలో ప్రచారం చేస్తున్నరు. ఇటు మైనంపల్లి తన రాజకీయ పదక రచనలతో మండల బూత్ స్థాయి నుంచి అధికారం కోసం తన అనుచరులను పరుగు పెట్టిస్తున్నాడు.. మంత్రి మల్లారెడ్డి తన అల్లుని గెలిపించుకోవడానికి ఎంతటికైనా దిగజారే ప్రయత్నం చేయక మానడు అలా అని మైనంపల్లి దెబ్బకు మామ అల్లుళ్ళు మామ అంటారా లేకపోతే గులాబీ జెండా నిగరేస్తారా అన్నది ప్రజలే నిర్ణయించాలి...

**ఏదిఏమైనా అటు మైనంపల్లి ఇటు మర్రి రాజశేఖర్ రెడ్డి పోటాపోటీగా ఎన్నికల సమరం జరుగుతూనే ఉంది. దీనికి తోడు ఎలక్షన్ లో ఎలాగూ మద్యం మాంసం మనీ పంపకాలు జరుగుతూనే ఉంటాయి కాబట్టి ఈసారి మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలకు ఎన్నికల పండగ మత్తు గమ్మత్తుగా సాగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది...**

**మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజిగిరి నియోజకవర్గం లో ప్రతి గడపకు తెలుసా అంటే తెలియదు అనే అనుమానాలు ఉన్నప్పటికీ అటు మైనంపల్లి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల కష్టాలను తెలుసుకొని అనుకూల ప్రతికూల సమయాల్లో కూడా అతివృష్టి అనావృష్టి సమయాల్లో కూడా ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ జననేతగా ఎదిగిన మైనంపల్లి ముందు మర్రి రాజశేఖర్ రెడ్డి విజయాన్ని సాధించగలడా!?**

ఇక అధికారం కోసం ఎలాగైనా గెలవాలని ఉద్దేశంతో మర్రి రాజశేఖర్ రెడ్డి చేయని ప్రయత్నాలు లేకపోలేదు. మరి ప్రజలు ఎలా ఆశీర్వదిస్తారో ప్రజాక్షేత్రంలో ఎవరు నెగ్గుతారో ఎవరు ఓటమిని అంగీకరిస్తారో కాలమే నిర్ణయిస్తుంది. ఎంతైనా దొందదుగు స్వభావం గల మైనంపల్లి తన నోటిని అదుపులో పెట్టుకుంటే బాగుంటుంది అని గుసగుసలు గుప్పును వినిపిస్తున్నాయి... తొందరపాటు దుందుడుకు స్వభావం రాజకీయాల్లో ఎప్పటికీ పనిచేయవు కదా అయినా రాజకీయంలో పెద్దగా మిత్రులు ఉండరు శత్రువులు ఉండరు అందుకనే కాబోలు రాజకీయం అని అన్నారు కాబోలు..!



...✍ కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

# లంచం కోసం కక్కుర్తి

**నంద్యాల**

ప్రభుత్వ ఉద్యోగం...లక్షల్లో జీతాలు...ఆశ చెడ్డది.. కార్యాలయం లోకి అడుగుపెడితే చాలు..చిన్న పని చేయాలన్నా వేళల్లో లంచం లేనిదే ఆ కార్యాలయంలో పనులు జరగవని భాదితులు ఆరోపిస్తున్నారు.కార్యాలయం కు వచ్చే వారి నుంచి జలగల్లా ఫీక్కుతింటారని కొందరు భాదితులు పేర్కొంటున్నారు.కొన్నేళ్లుగా రైతన్నలు చుక్కల భూములతో ఇబ్బందులు పడుతున్నారు.సరైన సమయంలో వర్షాలు పడక వున్న భూములు కొందరివి చుక్కల భూములు గా ప్రభుత్వం గుర్తించడంతో అమ్ముకోవడానికి వీలు లేకుండా పోయింది.రైతన్నల కష్టాలను గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చుక్కల భూములను తొలగించి రైతన్నలను ఆదుకోవాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యమంత్రి నిర్ణయంతో చుక్కల భూములు ఉన్న రైతన్నలు ఎంతో సంతోషించారు.ఈ నేపథ్యంలోనే ఓ రైతన్న తనకు ఉన్న చుక్కల భూమి నుంచి విముక్తి చేయాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు.దేవుడు కరుణించిన పూజారి వరం ఇవ్వరనే సామెతల కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్ చేస్తూ ఓ అధికారి లంచం కోసం కక్కుర్తి పడి కటకటాల పాలయ్యాడు.లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా జిల్లా సబ్ రిజిస్టర్ కార్యాలయం లో పనిచేస్తున్న కిరణ్ కుమార్ రెడీ ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు. ఎ సిబి డిఎస్పీ వెంకటాద్రి మీడియా కు తెలిపిన వివరాల మేరకు ఆళ్లగడ్డ నియోజకవర్గం రుద్రవరం మండలం,ఆలమూరు గ్రామం,చిత్తరేని పల్లె గ్రామానికి చెందిన చెన్నప్ప అనే రైతు తనకు వున్న 3 ఎకరాల 20 సెంట్ల భూమి చుక్కల భుమిగా ఉందని ,చుక్కల భూమి నుంచి విముక్తి చేయాలని మూడు నెలల క్రితం జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలానీ సామున్ దృష్టికి తీసుకుని పోయారని ఎసిబి డిఎస్పీ పేర్కొన్నారు.రైతు సమస్యకు స్పందించిన కలెక్టర్ వెంటనే జిల్లా సబ్ రిజిస్టర్ కార్యాలయం అధికారులకు నెల లోపు రైతు కు చెందిన పొలానికి చుక్కల భూమి నుంచి విముక్తి చేయాలని ఆదేశించారని అన్నారు. రైతు చెన్నప్ప కార్యాలయం కు వెళ్లి చుక్కల భూమి విషయం అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లారని అన్నారు. కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్ రెడ్డి నీకు చెందిన చుక్కల భూమి కి విముక్తి లభించాలంటే 30 వేలు లంచం ఇస్తే పని నేను చేయిస్తానని రైతుకు చెప్పారని అన్నారు. అధికారి చెప్పిన 30 వేలు ఇవ్వలేక చివరకు 20 వేలు ఇస్తానని రైతు ఒప్పుకున్నారని అన్నారు. డబ్బు సర్దుబాటు కాకపోవడంతో 5 వేలు ఇస్తానని అధికారికి చెప్పడంతో సరే అని చెప్పి డబ్బు ఇక్కడ వద్ద మా డ్రైవర్ కు ఇవ్వాలని రైతుకు చెప్పారని అన్నారు.డి అర్ ఓ డ్రైవర్ ప్రకాష్ రెడ్డి కి డబ్బు ఇవ్వాలని చెప్పారని అన్నారు. కార్యాలయం కు ఎదురుగా వున్న కూల్ డ్రింక్ దుకాణంలో డ్రైవర్ ప్రకాష్ రెడీ కి రైతు చెన్నప్ప 5 వేలు లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు ఎసిబి డిఎస్పీ పేర్కొన్నారు.కార్యాలయంలో జరిన విషయాన్ని బాధిత రైతు పిర్యాదు చేయడంతో వల పన్ని పట్టుకున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు పట్టించుకోకుండా కేవలం డబ్బు కోసం రైతును మూడు నెలలుగా కార్యాలయం చుట్టూ తిప్పిన్చుకుంటున్నారని ఎసిబి డిఎస్పీ పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు లంచం అడిగితే ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఎసిబి టోల్ ఫ్రీ నంబర్ 14400 కు సమాచారం అందిస్తే,అందించినవారి పేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు.మరో వైపు ఆ కార్యాలయంలో పని చేస్తున్న కొందరు ఫెవికల్ వీరుల్లా తిష్ట వేసుకొని కార్యాలయం లోకి అడుగు పెట్టే వారి పనులకు లంచాల రూపంలో జలగళ్ళా పిక్కుతింటున్నారని కొందరు భాదితులు పేర్కొంటున్నారు.పెద్ద చేప దొరికింటే భాగుండేదని,చిన్న చేప దొరికిందని ప్రజలు వాపోతున్నారు.ఆ కార్యాలయంలో చిన్న పనులకు లంచాలు ఇచ్చి బాధపడిన భాదితులు పదుల సంఖ్యలో వున్నట్టు తెలుస్తోంది. నంద్యాల జిల్లా కావడంతో ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం లేనిదే పనులు జరగడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మరో వైపు జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పై ఎసిబి దాడులు జరుగుతుండడంతో తహశీల్దార్ కార్యాలయం పక్కన వున్న అస్సురెన్సుల జిల్లా రిజిస్టర్ కార్యాలయం వేల, వెల పోయింది.దాడుల నేపథ్యంలో తెలుసుకున్న డాక్యుమెంట్ రైటర్లు తమ దుకాణాలు మూసి పలాయనం చిత్తగించారు.తాలూకా పోలీస్ స్టేషన్ ఎదురుగా వున్న కాంప్లెక్స్ లో వేల రూపాయలు అద్దెకు తీసుకొని ఉదయం నుంచి రాత్రి వరకు డాక్యుమెంట్ రైటర్ల తో బిజీగా ఉన్న కాంప్లెక్స్ బోసిపోయింది.రిజిష్టర్ కార్యాలయంలో ప్రజల కంటే డాక్యుమెంట్ రైటర్లే అధికంగా కనిపిస్తుంటారు.రిజిష్టర్ కార్యాలయాల్లో డాక్యుమెంట్ రైటర్లను లోపలికి అనుమతులు లేకున్నా వారు లేకుంటే పనులు జరగవు అన్నా విధంగా ఎసిబి అధికారులు దాడులు చేస్తే కార్యాలయాలు బోసి పోతాయి అనేది నిజం.లంచం లేనిదే రిజిస్ట్రేషన్ లు కావు అన్నది సత్యం.



▶▶ మొదటిపేజీ తరువాయి

## సీఎం జగన్‌ను పొగడ్తలతో ముంచెత్తిన సీబీఐ మాజీ జేడీ

సమావేశంలో పాల్గొనేందుకు లక్ష్మీనారాయణ శ్రీశైలం వెళ్లారు. అయితే, శ్రీశైలంలోనే ఉన్న ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి ఉన్నారని తెలుసుకుని పూర్వ విద్యార్థుల సమావేశానికి రావాలంటూ ఆహ్వానించేందుకు వెళ్లారు. అదే సమయంలో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రాం జరుగుతోంది. జేడీ లక్ష్మీనారాయణ చూసిన ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి స్టేజి మీదికి లక్ష్మీనారాయణ ఆహ్వానించారు. ఈ సందర్భంగా జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. సీఎం పరిపాలన పైన ప్రశంసల వర్షం కురిపించారు. నాడు - నేడు కింద ప్రభుత్వ పాఠశాలలు చాలా అందంగా ముస్తాబయ్యాయని కొనియాడారు. అంగన్వాడీలలో చిన్నపిల్లలకు పౌష్టికాహారం రాగిజావ ఇవ్వడపై ప్రశంసలు కురిపించారు. జగనన్న ఆరోగ్య సురక్ష మంచి ప్రోగ్రామ్ అని కొనియాడారు. బాధితుల దగ్గరకే డాక్టర్లు వెళ్లి పరీక్షలు చేయడం.. మందులు ఇవ్వడం పట్ల మంచి పరిణామం అన్నారు. ఎవరైతే విద్యా వైద్య రంగాలలో మంచి పనులు చేస్తారో వారికి అంతే స్థాయిలో ఫలితం కూడా ఉంటుందని అన్నారు సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ. జగన్మోహన్ రెడ్డిని వివిధ కేసులలో సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అలాంటి లక్ష్మీనారాయణ అదే జగన్ పరిపాలనను అభినందించడం ప్రశంసల జల్లు కురిపించడం పట్ల సర్వత్రా చర్చగా మారింది..


# సెంటి మెంట్ కాకుండా.. అభివృద్ధే అజెండా




**హైదరాబాద్, అక్టోబరు 27**

తెలంగాణ రాజకీయం అంటే టీఆర్ఎస్.. టీఆర్ఎస్ అంటే కేసీఆర్. కేసీఆర్ పేరు చెప్పినా.. టీఆర్ఎస్ ను గుర్తు చేసుకున్నా అందరికీ గుర్తొచ్చేది తెలంగాణనే. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రాజకీయంగా తిరుగులేని స్థానం ఇచ్చింది తెలంగాణ. ఇక్కడ తెలంగాణ ప్రాంతం కాదు. ఉద్యమం. తెలంగాణ ఉద్యమం.ప్రజల్లో తెలంగాణపై ఉన్న ప్రేమను ఉద్యమంగా మార్చడం.. ఆ ఉద్యమానికి నేతృత్వం వహించడం వల్ల కేసీఆర్‌కు రాజకీయంగా బాహుబలిలాగా ఎదిగారు. ఎలాంటి పరిస్థితుల్లో అయినా ఆయనకు తెలంగాణ ఉద్యమమే అండగా నిలిచింది. కానీ ఈ సారి ఎన్నికల్లో ఈ తెలంగాణ ఉద్యమాన్ని ఆయన పక్కన పెట్టి అభివృద్ధి ఆయుధంతో బరిలోకి దిగారు. కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజల ఇంటి పార్టీగా మార్చారు. జాతీయ పార్టీలన్నీ దండగ.. తెలంగాణ మన ఇంటి పార్టీ .. వేరే పార్టీల మాయలో పడవద్దని కేసీఆర్ చెప్పే మాటలకు ప్రజలు ఎంతో ఆకర్షితులయ్యారు. మన పార్టీ అనే భావన.. సెంటిమెంట్ టీఆర్ఎస్‌కు రక్షణ కవచంగా ఉండేది. ఉద్యమ సమయంలో ఇతర పార్టీలన్నింటినీ వేరే ప్రాంత పార్టీలు అన్న ముద్ర పడేలా చేయడంలో సక్సెస్ అయ్యారు. స్వయం పాలన భావజాలంతో ఏర్పడిన పార్టీతో కేసీఆర్ తాను అనుకున్నది సాధించారు. కానీ పదేళ్ల తర్వాత పార్టీ పేరు మార్చడం ద్వారా కేసీఆర్ .. తెలంగాణ సెంటిమెంట్ ను వదిలేశారన్న అభిప్రాయం కలిగేలా చేశారు. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చడం.. తెలంగాణ స్థానంలో భారత్‌ను చేర్చడంతో విపక్ష పార్టీలు మొదట్లోనే విమర్శలు చేశాయి. కేసీఆర్‌కు తెలంగాణతో పేగుబంధం లేదని.. ఇప్పుడు పేరు బంధం కూడా తొలగించుకున్నారని రేవంత్ గతంలో విమర్శించారు. బండి సంజయ్.. తెలంగాణ అనే పదంతో రుణం తీర్చేసుకున్నారని అన్నారు. ప్రజల్లో కూా విస్తృత చర్చ జరగింది. దీంతో కేసీఆర్ పార్టీ పేరును భారత్ రాష్ట్రసమితి అనే అంశానికి పెద్దగా ప్రచారం రాకుండా జాగ్రత్త పడ్డారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లడం తగ్గించారు. కొంత కాలం మహారాష్ట్ర పైనే దృష్టి పెట్టారు. ఇటీవలి కాలంలో మహారాష్ట్ర వైపు కూడా వెళ్లడం లేదు. అయినా పోటీ పడుతోంది టీఆర్ఎస్ కాదు.. బీఆర్ఎస్ అనే భావన ప్రజల్లో పెంచేందుకు విపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. ఇప్పుడు బీఆర్ఎస్ కాదు.. టీఆర్ఎస్ ద్వారానే పోటీ అన్న అభిప్రాయాన్ని కల్పించడానికి కేసీఆర్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అందుకే ఇతర రాష్ట్రాల ఎన్నికల గురించి ఆలోచించడం లేదు. మూడోసారి తెలంగాణలో గెలిస్తే ... వచ్చే ఇమేజ్ తో దేశంలో కీలక పాత్ర పోషించవచ్చని నమ్ముతున్నారు. కేసీఆర్ రాజకీయ ప్రస్థానం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. రాజకీయాల్లో ఆయన వ్యూహాలు ... ఆయన అడుగులు... ఎవరూ ఊహించని విధంగా ఉంటాయి. తన మాటలే మంత్రంగా ఆయన చేసే రాజకీయాలు తెలంగాణ ప్రజల్ని కట్టి పడేస్తాయి. అయితే ఆయన బలం అంతా తెలంగాణ సెంటిమెంట్ లోనే ఉంది. గత రెండు ఎన్నికల్లో ఆయన ప్రసంగాలు ఎక్కడ మాట్లాడినా ప్రజలు ఎంతో ఆసక్తి చూపించేవారు. ఈ సారి కేసీఆర్ పూర్తిగా అభివృద్ధి రాజకీయాలు చేస్తున్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత కేసీఆర్ పాలనలో తెలంగాణ అభివృద్ధి చెందిందని ప్రజలకు గట్టిగా చెప్పాలనుకుంటున్నారు. కేసీఆర్ తనకు.. తన పార్టీకి ఇప్పటి వరకూ అండగా ఉన్న కవచకుండలం లాంటి సెంటిమెంట్ ను వదిలేసి ఎన్నికల్లో పోరాడుతున్నారు. ఫలితాన్ని బట్టి... చరిత్రలో కేసీఆర్ పేరు ఎలా ఉంటుందన్నది స్పష్టత వస్తుంది.

# రేవంత్ రెడ్డిని వెంటాడి ఓడించే దాకా నిద్రపోను




**హైదరాబాద్:**

బంజరాహిల్స్, తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మా రెడ్డి ఆధ్వర్యంలో, ఉప్పల్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన, వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు సమక్షంలో, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి వందల మంది కార్యకర్తలతో తరలివచ్చి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీనీ వీడి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరినటువంటి సోమశేఖర్ రెడ్డికి స్వాగతం తెలియజేస్తూనే, అందరం కలిసి కష్టపడి పనిచేసి కేసీఆర్ ని మూడవసారి ముఖ్యమంత్రిగా చూడాలన్నారు. కేసీఆర్ చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను, ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీలో అవకాశం ఇచ్చిన కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. రేవంత్ రెడ్డి బాధిత సంఘానికి తాను అధ్యక్షుడినని, కాంగ్రెస్ పార్టీ కోసం, అహర్నిశలు కష్టపడి పని చేసిన తనని రేవంత్ రెడ్డి నమ్మించి మోసం చేశాడంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టే ఆలోచనలో రేవంత్ రెడ్డి ఉన్నాడని, కొడంగల్ లో ప్రచారం చేసి వెంటాడి ఓడించే దాకా నిద్ర పోనని శపథం చేస్తూనే, ఉప్పల్ నియోజకవర్గంలో బండారి లక్ష్మారెడ్డి విజయం ఎప్పుడో ఖరారయ్యిందని, జీవితకాలం బిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. తెలంగాణకు భవిష్యత్ కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీతోనే ఉందని బలంగా నమ్మి, కాంగ్రెస్ పార్టీని విడి బిఆర్ఎస్ లో చేరిన నాయకులందరికీ అభినందనలు తెలుపుతూనే, కాంగ్రెస్ పార్టీకి నాయకుడే లేడని, వారిది బూతులు మాట్లాడే ఎజెండా అంటూ తూర్పారపట్టారు. కాంగ్రెస్ పార్టీ ట్రిక్కులను చిత్తు చేస్తూ కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం అంటూ కొనియాడారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉన్నారంటూ, ఉప్పల్ నియోజకవర్గంలో బండారి లక్ష్మారెడ్డి గారి విజయానికి అందరూ కలిసి పనిచేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డితో పాటు నియోజకవర్గ ముఖ్య నాయకులు పలువురు కార్పొరేటర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బిఎల్ఆర్ కి బ్రహ్మరథం పడుతున్న ఉప్పల్ ఓటర్లు

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ డివిజన్, శాంతినగర్ లో బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాలనీల్లోని పలు గుళ్ళను సందర్శించారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో జరిగిన అభివృద్ధిని, మేనిఫెస్టో ని ఓటర్లకు స్పష్టంగా వివరిస్తూ, ఉప్పల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ మూడవ సారి ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమని, అందుకు బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజక ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపియ్యాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో డివిజన్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## చర్లపల్లిలో ఖాళీ అవుతున్న కాంగ్రెస్

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గారి గెలుపు కోసం చర్లపల్లి డివిజన్ నుండి 100 మంది ముస్లిం మైనారిటీ కాంగ్రెస్ నాయకులు హోంమంత్రి మహమూద్ ఆలీ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా మహమూద్ ఆలీగారు వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా అహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, డివిజన్ ప్రెసిడెంట్ బద్రుద్దీన్, మహేష్ గౌడ్, బాల్ రెడ్డి, మల్లేష్, ప్రభాకర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, ప్రభు గౌడ్, ధనుంజయ్ గౌడ్, గిరిబాబు, కొమ్ము రమేష్, కొమ్ము సురేష్, భాను తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాకలో మావోయిస్టు పోస్టర్ల కలకలం

**సిద్దిపేట**

దుబ్బాకలో మావోయిస్టుల పోస్టర్లు కలకలం రేపాయి. దుబ్బాకదుంపలపల్లి మధ్య సీపీఐ మావోయిస్టు పార్టీ పేరుతో పిల్లర్ కు వాల్ పోస్టర్లు గుర్తు తెలియని వ్యక్తులు అంటించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ నాయకులని హెచ్చరిస్తూ వాల్ పోస్టర్లు కనిపించాయి. బి ఆర్ ఎస్ నాయకులు, ఇసుక మాఫీయా, భూ కబ్జా లు చేస్తున్నారు. ప్రశ్నించిన వారిపై దాడులు చేసి హత్యలు చేస్తున్నారు. ప్రజల పై బి ఆర్ ఎస్ నాయకులు పెత్తనం చేలాయిస్తున్నారు. బి ఆర్ ఎస్. నాయకులు ఇక నుండి ఇలాంటి చర్యలు మానుకోకపోతే ప్రజల ముందు శిక్షలు తప్పవని మావోయిస్టులు హెచ్చరించారు

## ఎంపి మాధవ్ సంచలన వ్యాఖ్యలు

**అనంతపురం**

సామాజిక సాధికార యాత్రలో హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2024లో చంద్రబాబు ఛస్తాడని.. జగన్మోహన్ రెడ్డి సీఎం అవుతారని జోస్యమో.. మరొకటో కానీ చెప్పారు. ఇప్పటికే జైలులోనే చంద్రబాబును చంపేందుకు వైసీపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, పలువురు టీడీపీ నేతలు పలు సందర్భాల్లో తెలి పారు. ఇప్పుడు చంద్రబాబు చస్తాడం టూ ఏకంగా వైసీపీ ఎంపీ అయిన గోరంట్ల మాధవ్ చేసిన వ్యాఖ్యలతో తెలుగు తమ్ముళ్లలో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.సామాజిక సాధి కార యాత్రలో గోరంట్ల మాధవ్ మాట్లా డుతూ.. చంద్రబాబు బస్సు యాత్ర చేసి.. జైలు యాత్ర చేస్తున్నాడన్నారు. పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర చేసి పారిపోయే యాత్ర చేస్తున్నారని విమర్శించారు. లోకేష్ పాదయాత్ర మొదలుపెట్టి పిల్లి యాత్ర చేస్తున్నాడ న్నారు. పవన్ వారాహి యాత్ర ఆపేసి ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారన్నారు. లోకేష్ తన పాదయాత్ర చుట్టి పెట్టి పారిపోయాడని గోరంట్ల మాధవ్ వ్యాఖ్యానించారు.

## మరో రెండు వారాలపాటు రోడ్డు కం రైలు వంతెన మూసివేత

**రాజమండ్రి**

రాజమండ్రి రోడ్డు కం రైలు వంతెన మరో రెండు వారాల పాటూ మూతపడుతోంది. రోడ్ కం రైలు బ్రిడ్జి మూసివేతను మరో రెండు వారాలు పొడిగించినట్లు తెలిపారు అధికారులు. మరమ్మతులు ఇంకా పూర్తికాకపోవడంతో వచ్చే నెల 10 వరకూ బ్రిడ్జిపై రాకపోకలు నిషేధిస్తున్నట్టు కలెక్టర్ మాధవీలత తెలిపారు. గత నెల 27 వ తేదీ నుంచీ వంతెనపై ట్రాఫిక్కు నిలిపివేసి సు మారు 2 కోట్ల నిధులతో మరమ్మత్తుల పనులు చేస్తు న్నారు.మొదట్లో అక్టోబరు 26వ తేదీ వరకూ బ్రిడ్జిపై రాకపోకలు నిషేధిస్తూ అధికారులు ఉత్తర్వులు విడు దల చేశారు. అయితే ఆ గడువు నేటితో ముగుస్తుం డడంతో ఆర్అండ్బీ అధికారుల అభ్యర్థన మేరకు మరో రెండు వారాలు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నా మని కలెక్టర్ మాధవీలత తెలిపారు. ఇప్పటికే బ్రిడ్జి మూసివేతతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. ఎప్పుడెప్పుడు బ్రిడ్జి తెరుస్తారా అని చాలా మంది ఎదురు చూస్తున్న తరుణంలో నిషేధాన్ని పొడి గించడం నిరాశకు గురి చేసింది. బ్రిడ్జిపై నిషేధం గడువు మరో రెండు వారాలు పొడిగించడంతో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## బంగారు నగలు స్వాధీనం

**సంగారెడ్డి**

సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లి మండలం మాడిగి అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద పోలీసుల తనిఖీలో బంగారం పట్టుపడింది. గురువారం రాత్రి పోలీసులు జరిపిన సోదాల్లో 6,986.30 గ్రాముల 22క్యారెట్ల బంగారు నగలు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు 4కోట్ల 55 లక్షల రూపాయలు ఉంటుందని అంచనా వేస్తున్నార. సరైన పత్రాలు లేకపోవడంతోఅధికారులు సీజ్ చేసారు.

## ఇబ్రహీంపట్నంలో అందోళన

**విజయవాడ**

ఎన్టీఆర్ జిల్లా పశ్చిమ ఇబ్రహీంపట్నంలో బూడిద సమస్య నానాటికీ ఎక్కువైపోతోంది. నిత్యం నరకయాతన ఎదురవడంతో పశ్చిమ ఇబ్రహీంపట్నం గ్రామ ప్రజలు రోడెక్కారు. ... నేషనల్ హైవే 65 దిగ్బంధించి బూడిద సమస్య తీరే వరకు అక్కడ నుండి కదిలేది లేదని తెగేసి చెప్పారు. దాంతో ట్రాఫిక్ భారీగా స్తంభించింది. రంగంలోకి దిగిన ఇబ్రహీంపట్నం పోలీసులు గ్రామస్తులకు నచ్చచెప్పి ట్రాఫిక్ ను నియంత్రించారు.

## మంత్రి కోడలు అయితే ప్రచారంచేసే హక్కు ఆమెకులేదా..?



**మేడిపల్లి, అక్టోబర్ 27 :**

మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ప్రచార సభలో కాంగ్రెస్ నాయకులు రాపోలు రాములు మంత్రి మల్లారెడ్డి కోడలు ప్రీతి రెడ్డి పై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దీంతో ఆగ్రహించిన బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్, స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో కొత్త లక్ష్మీ రవి గౌడ్ మాట్లాడుతూ... ఒక మహిళ అని చూడకుండా ఇష్టం వచ్చినట్లు అసభ్యకరంగా రాపోలు రాములు ఆమెపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే బయటకు వచ్చి మాట్లాడు ప్రీతి రెడ్డి పై చేసిన కామెంట్లకు మహిళలు నిన్ను చెప్పులతో కొడతారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇలా ఒక మహిళపై అనుచిత వాక్యాలు రంభ, ఊర్వశి, మేనక అంటూ ప్రీతి శర్మ అలియాస్ ప్రీతి రెడ్డి అంటూ వ్యంగంగా మాట్లాడారని తీవ్రంగా ఖండిస్తున్నాం. పెండ్లి కి ముందు ఉన్న పేరు పెండ్లి తర్వాత ఇంటి పేరు కూడా మారుతుందని గుర్తుంచుకోవాలని, మహిళగా ఆమెకు హక్కు ఉందని పేర్కొన్నారు. ప్రీతి రెడ్డి పై రాపోలు రాములు చేసిన వ్యాఖ్యలు తక్షణమే వెనక్కి తీసుకోవాలని మహిళా కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మహిళ కార్పొరేటర్లు పులకండ్ల హేమలత జంగారెడ్డి, కాటేపల్లి లత రామచంద్రర్ రెడ్డి, మోదుగు లావణ్య శేఖర్ రెడ్డి, బొమ్మక్ సుగుణ బాలయ్య, మహేశ్వరి కృపా సాగర్, 15వ డివిజన్ బిఆర్ఎస్ ఇంచార్జి సిగురు రేణుక రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లో చేరిన బిఎస్పి నాయకులు

### సర్పంచ్ వనజ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు



**శామిర్ పేట్, జయభేరి, అక్టోబర్27:-**

సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి బిఆర్ఎస్ పార్టీలోకి ఇతర పార్టీల నుండి వలసలు భారీ గా పెరిగుతున్నాయని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శామీర్ పేట్ మండలం లాల్ గడి మలక్ పేట్ గ్రామంలో సర్పంచ్ వనజ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బీఎస్ పి పార్టీ నాయకులు మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అహ్మద్, సయ్యద్ గౌస్, సయ్యద్ సత్తార్, సయ్యద్ దావుద్, సయ్యద్ యుసౌఫ్, సయ్యద్ ఫాయ్యాజ్, అలీమ్, కైరా, గణేష్, బీర్కూర్ జహంగీర్ తదితరులు బిస్పి పార్టీ నుండి 30మంది యువకులు మంత్రి మల్లారెడ్డి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీకి వలసలు బాగా పెరుగుతున్నాయని అన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి అందాయని, అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని మూడోసారి కెసిఆర్ సీఎం కావడం పక్కా అని జోష్యం చెప్పారు. పార్టీలో చేరిన యువకులు నాయకులు రాబోయే ఎన్నికల్లో కష్టపడి పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కో ఎంపీపీ దాసరి ఎల్లు బాయ్ బాబు, శామిర్ పేట్ మండల్ పార్టీ ప్రెసిడెంట్ సుదర్శన్, కో ఆప్షన్ మెంబర్ జహీరుద్దీన్, వార్డ్ సభ్యులు ఆకుల పావని వెంకటేష్, హరి బాబు, నేమురి నగేష్, ఎల్లం, బిఆర్ఎస్ కార్యకర్తలు జనరల్ సెక్రెటరీ మురళి చారి, బండి రవి గ్రామ అధ్యక్షుడు, యూత్ అధ్యక్షుడు మచ్చ అశోక్, నర్సింగ్ రావు, ఉప్పల అశోక్, కైరా నర్సింగ్ రావు, కైరా బాలు, మొహ్మద్ గౌస్, దాసరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరికలు

**మేడ్చల్ :**



ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా పలువురు పార్టీలోకి చేరుతున్నారని మంత్రి మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం మేడ్చల్ మున్సిపాలిటీ 17, 18 వార్డులకు చెందిన యువకులు, మహిళలు సీనియర్ నాయకుడు రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి మంత్రి మల్లారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం నిరంతరం ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆర్థికంగా ఆదుకుంటూ వారి అభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో రకాలుగా తోడ్పాటు అందిస్తుందని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంటే స్కామ్ లు, బిఆర్ఎస్ అంటే స్కీంలు అని మంత్రి అన్నారు. కాంగ్రెస్ నాయకులు వాపుని చూసి బలం అనుకుంటున్నారని కర్ణాటక మంత్రం తెలంగాణలో ఫలించదని మూడు నెలల్లో కర్ణాటకలో కాంగ్రెస్ పాలన పై ప్రజలు విసుగుచెందరని మల్లారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ దీపికా నర్సింహారెడ్డి, పట్టణ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, నాయకులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## బిఎల్ఆర్ కి పెరుగుతున్న మార్నింగ్ వాకర్స్ మద్దతు

**ఉప్పల్:**

వాకర్స్ తో వాకింగ్ కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ మునిసిపల్ గ్రౌండ్ లో బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బండారి లక్ష్మారెడ్డి వాకర్స్ అసోసియేషన్ సభ్యులుతో చాయిపే ములాఖత్ పేరుతో ఆత్మీయంగా కలవడం జరిగింది. తెలంగాణ సాధించిన తర్వాత కేసీఆర్ చేసిన అభివృద్ధిని, అలాగే అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను, ఎన్నికల మేనిఫెస్టోను, కేటిఆర్ నాయకత్వంలో పెరిగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వాకర్స్ కి వివరిస్తూ, తెలంగాణకు బిఆర్ఎస్ పార్టీ, కేసిఆరే శ్రీరామరక్ష అని తెలుపుతూ, తెలంగాణను దేశంలో అగ్రభాగాన నిలిపిన లెజెండ్ కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా తెలంగాణ చరిత్రలో శాశ్వతంగా నిలిచి పోవాలంటే, ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి తనని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బండారి లక్ష్మారెడ్డి తో ఆత్మీయంగా మాట్లాడిన వాకర్స్ నుండి విశేష స్పందన లభించింది. 75 యేండ్ల కాంగ్రెస్ పాలనలో జరగని అభివృద్ధిని, తొమ్మిదిన్నర సంవత్సరాలలో చేసి చూపించిన దార్శనికుడు కేసీఆర్ అంటూ, బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకే ఓటేసి, ఉప్పల్ నియోజకవర్గం నుండి అత్యంత భారీ మెజారిటీతో బండారి లక్ష్మారెడ్డి గారిని అసెంబ్లీకి పంపిస్తామని ఏకగ్రవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో చిల్కనగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, పలువురు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## రామంతాపూర్ లో బిఆర్ఎస్ కారు జోరు

**జయభేరి, ఉప్పల్ :**

రామంతాపూర్ డివిజన్, శ్రీ నగర్ కాలనీ లో ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గడపగడపకు ప్రచారం మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు అద్వర్యం లో శ్రీ నగర్ కాలనీ లో ఆంజనేయ స్వామి టెంపుల్ దర్శించుకొని ప్రచారం ప్రారంబించారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో జరిగిన అభివృద్ధిని, మేనిఫెస్టో ని ఓటర్లకు స్పష్టంగా వివరిస్తూ, ఉప్పల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ మూడవ సారి ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమని, అందుకు బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజక ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపియ్యాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో డివిజన్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభాత జయభేరి
jayabheridaily.com

# బిఆర్ఎస్ ను నమ్మే పరిస్థితి లేదు

## కాంగ్రెస్ లోకి బిఆర్ఎస్ నుండి 50 మంది చేరిక.. తుంకుంట లో కాంగ్రెస్ ఆశీర్వాద సభ - మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**శామీర్‌పేట,జయభేరి, అక్టోబరు 27 :**

బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. తుంకుంట మున్సిపల్ లో ఉమ్మడి శామిర్ పేట్ కాంగ్రెస్ ఆశీర్వాద సభ శుక్రవారం నిర్వహించింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న దోపిడీ అక్రమాలతో తట్టుకోలేని పరిస్థితి వచ్చింది అన్నారు. ప్రజలకు చెప్పాలో తెలియక కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టో ను కాపికొట్టిందని ఎద్దేవా చేశారు. పార్టీ అన్నప్పుడు కొన్ని ఇబ్బందులు ఉంటాయని వాటితో ప్రజలు, కార్యకర్తలు ఇబ్బందులు పదవద్దన్నారు. సమన్వయంతో కలసి కట్టుగా పనిచేసి బిఆర్ఎస్ కు పుట్టగతులు లేకుండా చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో బూత్ కమిటీ లు వేసుకొని పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీతో బిఆర్ఎస్ నేతలతో ఇబ్బందులు పడకుండా కార్యకర్తలు ఈ 30 రోజులు కాస్త కష్టపడాల్సిన అవసరం ఉందన్నారు రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రజలకు పార్టీ కార్యకర్తలకు మంచి రోజులు వస్తున్నాయని అన్నారు కార్యకర్తలు కంకణ బద్ధులై పనిచేసి ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు మంచి రోజులు మంచి రోజులు వస్తున్నాయి అన్నారు , వజ్రేష్ యాదవ్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరరు. ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్ మాట్లాడుతు మల్లారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన ప్రజలకు చేసిందేమి లేదన్నారు. మంత్రిగా ప్రజలను, ప్రజల ఆస్తులను దోచుకున్నారని విమర్శించారు.





ఈసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే తన కొడుకులు కోడళ్లు బామ్మర్ధులకే పట్టం కడతాడని ప్రజలు జాగ్రత్త పడాలన్నారు. కేసీఆర్ లెక్క మేడ్చల్ లో కుటుంబ పాలన, డబ్బులు వునవలకే పదవులు అనే మాటలను నిజం చేస్తాడని వివరించారు. మల్లారెడ్డిని చిత్తుగా ఓడించి మేడ్చల్ ప్రజల సత్తా చాటాలని ప్రజలు మేలుకోవాలని పిలుపునిచ్చారు . ప్రజల కోసమే పనిచేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించనని కొరారు. ఈ కార్యక్రమంలో నక్కా ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ అద్యక్షుడు వేణుగోపాల రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ నుండీ చెరికలు:**

జగ్గంగూడ మాజీ సర్పంచ్ శశికళ శ్రీనివాస్, రైతు అద్యక్షుడు రామచంద్రారెడ్డి, అనంతరం గ్రామం నుంచి, కొల్తూరు గ్రామల నుంచి 50 మంది బీసీలు నుంచి కాంగ్రెస్‌లో చేరగా సుధీర్ రెడ్డి, వజ్రేషియాదవ్ లు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.



# సాయి గీత ఆశ్రమంలో మంత్రి దంపతుల పూజలు

**మేడ్చల్ :**

మేడ్చల్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి దంపతులు శ్రీ సాయి గీతా ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు గుండ్లపోచంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ దామన్నగారి ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న చామకూర మల్లారెడ్డి భారీ మెజార్టీతో గెలిచేలా దీవించాలని రుద్రాక్ష. జెమ్మీ చెట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అనంతరం సాయి గీతా ఆశ్రమం పెద్దలు శ్రీ సాయి మంత్రి మల్లారెడ్డి దంపతులకు ఆశీర్వచనం చేసి రానున్న శాసనసభ ఎన్నికల్లో మీ గెలుపు తథ్యమని దీవించినట్లు ప్రభాకర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ దర్గ దయాకర్ రెడ్డి.గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయ పట్టణానికి చెందిన కందాడి శశిధర్ రెడ్డి. బొక్క కృష్ణారెడ్డి. దామన్నగారి సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# విశేష స్పందన

బోడుప్పల్ నగరపాలక సంస్థ 5వ డివిజన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాష్ట్ర మంత్రి చామకూర మల్లారెడ్డి విజయం కొరకు ఇంటింటికిప్రచారం చేస్తూ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ NIN కాలనీ, భీమ్ రెడ్డి నగర్ కాలనీ, IICT కాలనీ లో అధిక సంఖ్యలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. కాలనీవాసుల నుండి విశేష స్పందన లభించింది. కాలనీ వాసులకు కార్పొరేటర్ ధన్యవాదాలు తెలియజేస్తూ కారు గుర్తుకు ఓటేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

✍ జయభేరి, మేడిపల్లి





# చిలకనగర్ డివిజన్లో బిఆర్ఎస్ పార్టీ విస్తృత ప్రచారం

**✍ జయభేరి, ఉప్పల్ :**

చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ లోని ముఖ్య నాయకులతో డివిజన్లోని చిల్కానగర్ గడ్డ నుండి మర్ల మైసమ్మ టెంపుల్, విజ్ఞాన్ స్కూల్ నుండి బలేందర్ షాప్ వరకు గడపగడపకు విస్తృత ప్రచారం నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలు, మానిఫెస్టో వివరిస్తూ, కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో చిలుక నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఒక్క నెలలోనే బీజేపీకి 'అపరిచితుడు' సినిమా

**హైదరాబాద్, అక్టోబర్ 27**

మస్తు షేడ్స్ ఉన్నయ్ నీలో.. కమల్ హాసన్' డైలాగ్ బాగా ఫేమస్... ఇప్పుడు సోషల్ మీడియాలో ఈ పొలిటికల్ సర్కిల్‌లో ఈ డైలాగ్‌ను కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వాడుతున్నారు. అంతేకాదు.. ఒక్క నెలలోనే బీజేపీకి 'అపరిచితుడు' సినిమా చూపించాడంటూ నెటిజన్స్ పేర్కొంటున్నారు. అక్టోబర్ 5 న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఒక పెద్ద లేఖను విడుదల చేశారు. అంతేకాదు.. బీజేపీ ముఖ్య నేతలెవరూ పార్టీని వీడరంటూ అభయం ఇచ్చేశారు.అక్టోబర్ 6న బీజేపీ అధిష్టానం కోమటిరెడ్డికి స్టీరింగ్ కమిటీ చైర్మన్ పదవి ఇచ్చింది. అక్టోబర్ 16న చౌటుప్పల్‌లో బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించారు.క్రమంగా పార్టీకి దూరంగా ఉంటూ.. ఢిల్లీ కాంగ్రెస్‌కు దగ్గరయ్యారు. విమానం ఎక్కి ఢిల్లీకి వెళ్లి చర్చలు జరిపి వచ్చేశారు. 'త్వరలో నిర్ణయం తీసుకుంటా' అంటూ దసరానాడు బాంబు పేల్చాడు. ఈ పరిణామాలు చూసిన రాజకీయ విశ్లేషకులు ఆశ్చర్యపోతున్నారు. రాజగోపాల్‌రెడ్డి స్థాయి ఉన్న నేతలు సాధారణంగా పార్టీ మారే నిర్ణయంపై కనీసం నెలరోజులపాటు చర్చ లు జరుపుతారని చెప్తున్నారు. అంటే.. అక్టోబర్ మొదలయ్యేనాటికే ఆయన పార్టీ మారాలని ఫిక్స్ అయ్యారంటున్నారు. అయినా పైకి కనిపించకుండా ఏకంగా రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో పాల్గొని, పార్టీ కార్యాలయాలను ప్రారంభించడం వంటివన్నీ చూస్తుంటే బీజేపీకి 'అక్టోబర్‌లో అపరిచితుడు' అనే సినిమా చూపించారంటూ ఎగతాళి చేస్తున్నారు.

# నేను పక్క లోకల్.. మల్లారెడ్డి నాన్ లోకల్

## మేడ్చల్ అభివృద్ధి శిలాఫలకకే పరిమితం.. ఓటమి భయంతోనే గ్రామాల్లో కోట్ల డబ్బుల ఖర్చు.. ఈడి కి దొరికిన దొంగ మల్లారెడ్డి - తోటకూర వజ్రేష్ యాదవ్

**మేడ్చల్ :**

మంత్రి మల్లారెడ్డి పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. నేను పక్క లోకల్ మల్లారెడ్డి నాన్ లోకల్ అని మల్లారెడ్డి రాజకీయాల్లో తన కంటే 20 ఏళ్లు జూనియర్ మల్లారెడ్డికి తనను విమర్శించే స్థాయి లేదని వజ్రేష్ యాదవ్ విమర్శించారు. శుక్రవారం మేడ్చల్ పట్టణంలో మేడ్చల్ ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో మేడ్చల్ మండలం లోని పలు గ్రామాల నుండి వివిధ పార్టీలకు చెందిన పలువురు మండల అధ్యక్షుడు రమణ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,నక్క ప్రభాకర్ గౌడ్,వజ్రేష్ యాదవ్ లు పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వజ్రేష్‌యాదవ్ మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి గడిచి ఐదు ఏళ్లలో మేడ్చల్ నియోజకవర్గంలో శిలాఫలకల వద్ద ఫోటోలకు పోజులు ఇవ్వడం తప్ప మల్లారెడ్డి చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు.ప్రజా



సమస్యలను ఒక్కరోజు కూడా పట్టించుకోకుండా భూకబ్జా లకు పాల్పడుతున్నా వ్యక్తి మల్లారెడ్డి అని వజ్రేష్ యాదవ్ ఆరోపించారు. మేడ్చల్ లో తనకు పోటీయే లేదన్న మల్లారెడ్డికి కాంగ్రేస్ అభ్యర్థి అయిన తనను చూస్తే భయం చుట్టుకుందని అందుకే గ్రామాల్లో రోడ్లు,గుడిలు పేరుతో విచ్చల విడిగా డబ్బులు ఖర్చు చేస్తున్నారని, ఎంత ఖర్చు పెట్టిన బడుగు బలహీన వర్గానికి చెందిన తననే ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తారని వజ్రేష్ యాదవ్ తెలిపారు. తను గెలుపొందిన వెంటనే నియోజకవర్గంలో కబ్జాలకు పాల్పడిన మల్లారెడ్డి అక్రమాలను బయటపెట్టి జైలు కు పంపడం ఖాయమని వజ్రేష్ యాదవ్ పేర్కొన్నారు.గుట్టలుగుట్టల డబ్బులతో ఈడి కి దొరికిన దొంగ మల్లారెడ్డి అని రాత్రికిరాత్రి మోడీ,కేసీఆర్ కాళ్ళు పట్టుకొని కేసుల నుండి తప్పించుకున్నా విషయం మరిచిపోయావ అని మల్లారెడ్డి ని ఎద్దవా చేశారు. మున్సిపల్,కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్,కౌన్సిలర్ల టికెట్లు అమ్ముకున్న నిన్ను బిఆర్ఎస్ కార్యకర్తలే చావు దెబ్బ కొడతారన్నారు.నేను నిక్కసాయిన బడుగు బలహీన వర్గాల బిడ్డను నన్ను ప్రజలు ఆదరిస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మలిపెద్ది సుదీర్ రెడ్డి పొట్టకొట్టి ఎమ్మెల్యే సీటుతో మంత్రి అయ్యావని గుర్తు చేశారు. మల్లారెడ్డి చేసిన అక్రమాలను బయటపెట్టి జైకు పంపడం ఖాయని వజ్రేష్‌యాదవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి,నక్క ప్రభాకర్ గౌడ్, రాపోలు రాములు,మండల అధ్యక్షుడు రమణ రెడ్డి,మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్ల సాయిపేట శ్రీనివాస్, చాప రాజు,నాయకులు మల్లేష్ గౌడ్, భేరి ఈశ్వర్, రాఘవేందర్ గౌడ్,బల్ రెడ్డి,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# ముక్కోణపు పోటీలో గెలుపు ఎవరిది

**ఇంఫాల్, అక్టోబరు 27**

ఈశాన్య రాష్ట్రమైన మిజోరం అసెంబ్లీకి వచ్చే నెల 7న అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఎన్నికల్లో ముక్కోణపు పోటీ తప్పేలా లేదు. ఈ ఏడాది పొరుగున్న ఉన్న మరో ఈశాన్య రాష్ట్రం మణిపూర్ లో చోటు చేసుకున్న వరుస ఘటనల ప్రభావం మిజోరంపై కనిపిస్తోంది. ముఖ్యంగా క్రైస్తవుల్లో బీజేపీపై ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. మణిపూర్ లో హిందువులైన మెయిటీలను వెనకేసుకొచ్చి క్రైస్తవ కుకీలపై దాడులకు కారణమయ్యారనే అపప్రదను బీజేపీ మూటగట్టుకుంది.మిజోరంలోని 8 జిల్లాల్లోనూ క్రైస్తవులే మెజారిటీ జనాభాగా ఉన్నారు. ఈ నేపథ్యంలో క్రైస్తవుల ఓట్లు లేకుండా ఇక్కడ ఏ పార్టీ గెలిచే అవకాశం లేదు. అలాంటి పరిస్థితుల్లో బీజేపీ మద్దతుతో సీఎంగా ఉన్న ఎంఎన్ఎఫ్ నేత జోరామ్ తంగాకు ఈసారి పరిస్థితులు ఏమాత్రం అనుకూలంగా కనిపించడం లేదు. ముఖ్యంగా మణిపూర్ ఘటనల తర్వాత బీజేపీకి దూరంగా జరుగుతూ, కుకీలకు మద్దతుగా తమ ఎంపీలతో పార్లమెంటులో సైతం ఓటు వేయించిన ఆయన.. మరోసారి తమను ఆదరించాలని కోరుతున్నారు.కానీ మిజోరం చరిత్ర చూసుకుంటే 1989 నుంచి ఇప్పటివరకూ అధికారం కాంగ్రెస్, ఎంఎన్ఎఫ్ మధ్య చేతులు మారుతూ వస్తోంది. దీంతో ఈసారి ఎలాగైనా అధికారం దక్కించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. మణిపూర్ ఘటనల్ని రాహుల్ గాంధీ పార్లమెంటులో హైలెట్ చేయడం, అవిశ్వాస తీర్మానం పెట్టించడం, అలాగే తాజాగా మణిపూర్ కంటే ఇజ్రాయెల్ ముఖ్యమైపోయిందంటూ కేంద్రంపై విమర్శలు చేయడం ఇందులో భాగమే.నెలలో ఎన్నికలు జరగబోతున్న ఐదు రాష్ట్రాల్లో మిగతా నాలుగు రాష్ట్రాల్లో పరిస్థితులు తమకు అనుకూలంగా కనిపిస్తున్న నేపథ్యంలో మిజోరంను కూడా ఆ జాబితాలో చేర్చాలని రాహులు పట్టుదలగా ఉన్నారు. అందుకే తాజాగా రెండు రోజుల పాటు రాష్ట్రంలో పూర్తిస్థాయిలో పర్యటించారు. అయితే ప్రస్తుతం 80 ఏళ్ల వృద్ధుడైన కాంగ్రెస్ మాజీ సీఎం లాల్ తన్హావాలా.. మరోసారి లీడ్ చేసే పరిస్థితి లేదు. ఆయన స్థానంలో పీసీసీ అధ్యక్షుడైన లాల్ స్వాతా ఐకానిక్ నేత కాకపోవడం, స్థానిక సంప్రదాయాలపై పూర్తిగా అవగాహన లేకపోవడం మైనస్ అవుతోంది. అయినా అధికార ఎంఎన్ఎఫ్ కూటమి, మరో పార్టీ జోరాం పీపుల్స్ మూవ్ మెంట్ (జెడ్పీఎం)లతో పోటీ పడి అత్యధిక స్థానాలు గెల్చుకుంటామనే ధీమాలో ఉంది.

# తెలంగాణ మాల మహానాడు ఆవిర్భావ దినోత్సవం

**రేగొండ :**

జయశంకర్ జిల్లా రేగొండ మండలం జాతీయ మాల మానాడు ఆధ్వర్యంలో తెలంగాణ మాల మహానాడు ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రేగొండ మండల అధ్యక్షులు మండల తిరుపతి, ఆధ్వర్యంలో తెలంగాణ మాల మహానాడు 18వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల ప్రభాకర్ మండల హెడ్ క్వార్టర్ నందు కేక్ కట్ చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన అనంతరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల ప్రభాకర్ మాట్లాడుతూ.. జాతీయ మాల మానాడు బలోపేతానికి అన్ని గ్రామాలలో గ్రామ కమిటీలను, మండల కమిటీలను, జిల్లా కమిటీలను పటిష్టంగా చేయడం జరిగింది అని అన్నారు. మాలలందరూఐక్యంగా మాలల హక్కుల కోసం పోరాడాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రకటించక ముందే అక్టోబర్ 27, 2006 సంవత్సరము తెలంగాణ మాల మాహనాడుగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఏటూరు నాగారంలో పురుడు పో సుకొని అంచలంచలుగా ఎదిగి జాతీయ మాల మహానాడు ఆవిర్భవించడం జరిగింది. రానున్న రోజుల్లో మాలలు రాజకీయంగా, ఆర్థికంగాఎదగాలంటే మాలలు ఏకతాటిపై వచ్చి మన హక్కుల కోసం పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల ప్రభాకర్ కోరారు. ఇట్టి కార్యక్రమంలో గొరి కొత్తపల్లి మండల అధ్యక్షులు పసుల రాకేష్, జిల్లా నాయకులు గంజి రజనీకాంత్, పొన్నగంటి అశోక్, ఎడ్ల నరసయ్య, ఎలబద్రి సూర్యం, ఎలబద్రి మొగిలి, గంజి నవీన్, గంపల అఖిల్, గంజి చంద్రమౌళి, పత్తి తిరుపతి, మహేందర్, పొన్నగంటి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.





# షర్మిలకు బైనాక్యులర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 27**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్న వైయస్సార్ తెలంగాణ పార్టీ కి కేంద్ర ఎన్నికల సంఘం ఉమ్మడి గుర్తును కేటాయించింది. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఆ పార్టీకి బైనాక్యులర్ గుర్తును కేటాయిస్తూ ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలుగా తమకు ఉమ్మడి గుర్తు కేటాయించాలని వైయస్సార్టీపీ ఈసీని ఇటీవల కోరింది. ఈ క్రమంలో రిజిస్టర్డ్ పార్టీగా ఉన్న వైయస్సార్ తెలంగాణ పార్టీ విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న కేంద్ర ఎన్నికల సంఘం పేరా 10బీ కింద అనుమతిస్తూ ఈ పార్టీకి ఉమ్మడి గుర్తును కేటాయించింది. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో వైయస్సార్టీపీ అభ్యర్థులకు బైనాక్యులర్ గుర్తును ఉమ్మడిగా కేటాయించింది. 50 మంది సొంత బందీల్ని చంపుకున్న ఇజ్రాయెల్ ? హమాస్ సంచలన ప్రకటన..! నిర్దిష్ట నిబంధనలకు లోబడి ఆ పార్టీ అభ్యర్థులకు బైనాక్యులర్ గుర్తును కేటాయించాలని ఎన్నికల సంఘం.. రిటర్నింగ్ అధికారులను ఆదేశించింది. అయితే, ఆ పార్టీ అభ్యర్థులు పోటీలో లేని నియోజకవర్గాల్లో మాత్రం ఇతర అభ్యర్థులు ఎంచుకునేలా ఫ్రీ సింబల్స్ జాబితాలో బైనాక్యులర్ గుర్తు అందుబాటులో ఉంటుందని ఈసీ స్పష్టం చేసింది. ఒకవేళ పార్టీ కనీసం 5 శాతం స్థానాల్లో అభ్యర్థులను నిలపకపోతే మాత్రం ఉమ్మడి గుర్తు అందుబాటులో ఉండదని ఈసీ పేర్కొంది. రాష్ట్రానికి సంబంధించి మరి కొన్ని రిజిస్టర్డ్ పార్టీలకు కూడా కేంద్ర ఎన్నికల సంఘం ఉమ్మడి గుర్తు కేటాయించింది. ఆజాద్ పార్టీకి సీసీటీవీ కెమెరా గుర్తును, విద్యార్థుల రాజకీయ పార్టీకి బ్యాట్ గుర్తు, జన శంఖారావం పార్టీకి లేడీస్ ఫింగర్ గుర్తును కేటాయించింది. కాగా, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో కలిసి వెళ్లాలని మొదట నిర్ణయించినప్పటికీ.. ఆ తర్వాత ఆ పార్టీ సానుకూలంగా స్పందించలేదని వైఎస్ షర్మిల తెలిపిన విషయం తెలిసిందే. ఓట్లు చీలకుండా ఉండేందుకు కాంగ్రెస్ పార్టీతో కలిసి వెళ్లాలని అనుకున్నామని కానీ.. ఇప్పుడు మాత్రం ఒంటరిగానే వైయస్సార్టీపీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని షర్మిల స్పష్టం చేశారు. తెలంగాణ లోని అన్ని నియోజకవర్గాల్లోనూ పోటీ చేస్తామని తెలిపారు.

# బొత్స అసహనంతో వున్నారు

**విజయనగరం :**

మంత్రి బొత్స సత్యనారాయణ అసహనంతో మాట్లాడుతున్నారని విజయన గరం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చీపురుపల్లి ఇన్చార్జి కిమిడి నాగార్జున అన్నారు.

విశాఖ జిల్లా తెలు గుదేశం పార్టీ కార్యాలయం లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్ర బాబు పైఅక్రమ కేసు పెట్టారని, తెలుగుదేశం పార్టీ లేకుండా చేయాలని కుట్ర పనుతు న్నారని అన్నారు.

వైసిపి మంత్రులు, ఎమ్మెల్యేలు బాధ్యతా రహితంగా మాట్లా డుతున్నారని,చంద్ర బాబు, భువనేశ్వరి, బ్రాహ్మణి, లోకేష్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నా మని చెప్పారు.



# యానిమల్.. లవ్ షేడ్ 'నే వేరే' పాట విడుదల

చార్ట్ బస్టర్ నెంబర్ 'అమ్మాయి' తర్వాత ప్రేక్షకులు, సంగీత ప్రియులకు మరింత ఉత్సాహాన్ని ఇస్తూ 'యానిమల్' సెకండ్ సింగిల్ 'నే వేరే' పాటని విడుదల చేశారు మేకర్స్. హ్యూమన్ ఎమోషన్స్ ని సరికొత్తగా హార్ట్ హిట్టింగ్ గా ప్రజెంట్ చేస్తూ, వివాహం తర్వాత తలెత్తే సంక్లిష్టమైన విభేధాలని ఈ సోల్ ఫుల్ ట్రాక్ లో చూపించారు. కార్తీక్ పాడిన 'నే వేరే' పాట.. లీడ్ పెయిర్ రణబీర్ కపూర్, రష్మిక మధ్య అనుబంధం, విభేదాలను లోతుగా ఎక్స్ ఫ్లోర్ చేస్తోంది. ఈ పాటని శ్రేయాస్ పురాణిక్ స్వరపరిచగా.. అనంత శ్రీరామ్ రాసిన సాహిత్యం ప్రేమలోని సంక్లిష్టమైన అంశాలను హత్తుకునేలా చూపించింది. ఈ ట్రాక్ మానవ వ్యక్తిత్వ, విభిన్న కోణాలను రివిల్ చేస్తూ 'యానిమల్' కోర్ కి అద్దం పడుతుంది. ఈ ట్రాక్ సాంప్రదాయ సరిహద్దులను దాటి సినిమా యొక్క ఆకర్షణీయమైన, ఆలోచింపజేసే కథనంలో గ్లింప్స్ ని ప్రజెంట్ చేస్తోంది.రణబీర్ కపూర్, రష్మిక మందన్న, అనిల్ కపూర్, బాబీ డియోల్, ప్రతిభావంతులైన స్టార్ కాస్త నటించిన క్రైమ్ డ్రామా 'యానిమల్' హ్యూమన్ ఎమోషన్స్ ని వివిధ కోణాలను లోతుగా ఎక్స్ ఫ్లోర్ చేయడం ద్వారా ప్రేక్షకులను థ్రిల్లింగ్ రైడ్‌లోకి తీసుకువెళుతుంది. భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ టిసిరీస్, మురాద్ ఖేతాని సినీ 1 స్టూడియోస్, ప్రణయ్ రెడ్డి వంగా భద్రకాళి పిక్చర్స్ పై యానిమల్ ని నిర్మిస్తునారు. యానిమల్ 1 డిసెంబర్ 2023న 5 భాషలలో హిందీ, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళంలో గ్రాండ్ గా విడుదలౌతుంది.



# 'టైగర్ 3' మిచ్చెల్ లీ.. కత్రినా కైఫ్ టవల్ ఫైట్

స్కార్లెట్ జాన్సన్ మూవీ బ్లాక్ విడో, జానీ డెప్ మూవీ పైరెట్స్ ఆఫ్ కరేబియన్, బ్రాడ్ పిట్ మూవీ బుల్లెట్ ట్రెయిన్, టామ్ హార్డీ మూవీ వెనమ్ ఇలా పలు హాలీవుడ్ చిత్రాల్లో అద్భుతమైన యాక్షన్ సన్నివేశాల్లో నటించి మెప్పించిన హాలీవుడ్ నటి మిచెల్ లీ తాజాగా 'టైగర్ 3' చిత్రంలో మరోసారి వావ్ అనిపించే యాక్షన్ సీక్వెన్స్‌లో మెప్పించనుంది. బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్, కత్రినా కైఫ్ జంటగా నటించిన యాక్షన్ ఓరియెంటెడ్ మూవీ 'టైగర్ 3'. రీసెంట్‌గా ఈ సినిమా ట్రైలర్ విడుదలైన సంగతి తెలిసిందే. ఇందులో కత్రినా, మిచెల్ లీ మధ్య ఉన్న టవల్ ఫైట్ సీన్ ఓ సన్నివేశంలో చూపించారు. ఆ ఒక సీన్ ఇంటర్నెట్‌లో ఎంత వైరల్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ టవల్ ఫైట్ సీన్‌ని టర్కిష్‌లోని హామామ్‌లో చిత్రీకరించారు. 'టైగర్ 3'లో చూపించిన టవల్ ఫైట్‌లోని ఓ చిన్న సన్నివేశం నెట్టింట వైరల్ కావటంపై మిచెల్ ఆశ్చర్యపోవటం లేదు. అందుకు కారణం.. కత్రినాతో మిచెల్ సదరు ఫైట్ సీన్‌ను ఎలా చేయాలి, ఎంత కొత్తగా చేస్తే ఆడియెన్స్‌కి అది కనెక్ట్ అవుతుందనే దానిపై రెండు వారాల పాటు రీసెర్చ్ చేసినట్లు చెప్పుకొచ్చారు. ఇంకా మిచెల్ లీ మాట్లాడుతూ "కత్రినాతో నేను చేసిన టవల్ ఫైట్‌కి సంబంధించిన చిన్న సన్నివేశం గురించి ఇలా అందరూ మాట్లాడుకోవటంపై నేనేమీ ఆశ్చర్యపోవటం లేదు. దీన్ని చిత్రీకరించే సమయంలో దీని గురించి అందరూ మాట్లాడుకునేంత డిఫరెంట్‌గా ఉంటుందని నమ్మాను. ఈ ఫైట్‌ను చిత్రీకరించటానికి ముందు నేను, కత్రినా కలిసి కొన్ని వారాల పాటు ప్రాక్టీస్ చేశాం. ఆ ఫైట్, దాన్ని డిజైన్ చేసిన తీరు అద్భుతం. అందులో నటించేటప్పుడు బాగా ఎంజాయ్ చేశాం. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌లో దీన్ని రూపొందించారు. కత్రినా కైఫ్ గొప్ప నటి. ఎంతో ప్రొఫెషనల్ పర్సన్. ఈ ఫైట్‌లో నటించటానికి తనెంతో కష్టపడింది. తనతో వర్క్ చేయటం ఎంతో సులువుగా అనిపించింది" అన్నారు. ఇంకా ఆమె మాట్లాడుతూ "మేం శరీరాలకు టవల్స్ చుట్టుకుని యాక్షన్ సీక్వెన్స్‌లో పాల్గొన్నాం. ఇలాంటి యాక్షన్ సీక్వెన్స్ చేయటానికి కచ్చితమైన యాక్షన్ కొరియోగ్రఫీ అవసరం. దాన్ని ఎంతో అందంగా డిజైన్ చేశారు. ఇదొక ఛాలెంజింగ్‌గా అనిపించింది. ఒకరినొకరు గాయపరుచుకోకుండా ఓ కచ్చితమైన దూరాన్ని పాటిస్తూ ఫైట్ సీక్వెన్స్‌లో పాల్గొనటం కూడా ఓ ఛాలెంజింగ్ విషయమే. ఇద్దరం ఎంతో ప్రొఫెషనల్‌గా ఉండటం వల్ల ఎలాంటి గాయాలు కాలేదు" అన్నారు. యష్ రాజ్ ఫిలిమ్స్ బ్యానర్ రూపొందిస్తోన్న స్పై యూనివర్స్‌లో భాగంగా టైగర్ 3 సినిమాను ఆదిత్య చోప్రా అన్ కాంప్రమైజ్డ్‌గా నిర్మించారు. మనీష్ శర్మ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా దీపావళి సందర్భంగా నవంబర్ 12న హిందీ, తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ కానుంది.





# ఆకాశందాటి వస్తావా.. 'శృంగార..' రిలీజ్

'బలగం' సినిమాతో తెలుగు సినిమా ఇండస్ట్రీలో సరికొత్త హిస్టరీ క్రియేట్ చేసిన నిర్మాణ సంస్థ దిల్ రాజు ప్రొడక్షన్స్. ఈ ప్రొడక్షన్ హౌస్ నుంచి వస్తోన్న లేటెస్ట్ సినిమా 'ఆకాశం దాటి వస్తావా'. దీంతో యంగ్ కొరియోగ్రాఫర్ యష్ హీరోగా పరిచయం అవుతున్నారు. CIA (కామ్రేడ్ ఇన్ అమెరికా) ఫేమ్, మలయాళ నటి కార్తీక మురళీ ధరన్ హీరోయిన్‌గా నటిస్తోంది.తెలుగు సినిమా ఇండస్ట్రీకి ఎంతో మంది దర్శకులను పరిచయం చేశారు ప్రముఖ నిర్మాత దిల్ రాజు. ఇప్పుడు 'ఆకాశం దాటి వస్తావా'తో శశి కుమార్ ముతులూరిని దిల్ రాజు ప్రొడక్షన్ సంస్థ దర్శకుడిగా పరిచయం చేస్తోంది. ఇదొక మ్యూజికల్ డాన్స్ బేస్డ్ లవ్ స్టోరి. రీసెంట్‌గా ఫస్ట్ సాంగ్ 'ఉన్నానో లేనో...' రిలీజ్ చేశారు. అంతకు ముందు విడుదల చేసిన ఆ సాంగ్, సినిమా టీజర్ ప్రేక్షకులు అందరిని ఆకట్టుకున్నాయి. ఈరోజు సినిమాలో సెకండ్ సింగిల్, రొమాంటిక్ మెలోడీగా రూపొందించిన 'శృంగార...' పాటను విడుదల చేశారు. శృంగార పాటను సంజిత్ హెగ్డే, మాళవికా శంకర్ ఆలపించారు. మ్యూజిక్ డైరెక్టర్ కార్తీక్ తన అద్భుతమైన గాత్రంతో పాటకు ప్రాణం పోశారు. దర్శకుడు శశి కుమార్ ముతులూరి ఈ సాంగ్ రాయడం విశేషం. ఇందులో హీరో హీరోయిన్లు యష్, కార్తీక మురళీధరన్ మధ్య కెమిస్ట్రీ అందంగా ఉంది. ప్రేమ జంట మధ్య ఎటువంటి అవధులు లేని స్వచ్ఛమైన రొమాన్స్ ఈ పాటలో చూపించారని చెప్పాలి. మొదట వాళ్లిద్దరిని చూపించి... ఆ తరువాత నెమ్మదిగా వాళ్ళ రొమాంటిక్ ప్రపంచంలోకి తీసుకువెళ్లారు దర్శకుడు. ప్రేక్షకులకు ఈ పాట చక్కటి కనువిందు అందిస్తుందని చెప్పడంలో ఎటువంటి సందేహం అవసరం లేదు.శిరీష్ సమర్పణలో హర్షిత్ రెడ్డి, హన్షితా రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బలగం తర్వాత వాళ్ళిద్దరూ నిర్మిస్తున్న చిత్రమిది. నటీనటులు: యశ్వంత్ మాస్టర్, కార్తీక మురళీధరన్ తదితరులు

# కమల్ హాసన్.. మణిరత్నం #KH234 గ్రాండ్ గా ప్రారంభం




ఉలగనాయగన్ కమల్ హాసన్, దిగ్గజ దర్శకుడు మణిరత్నం 1987లో విడుదలైన వారి కల్ట్ యాక్షన్ డ్రామా 'నాయకుడు' తర్వాత మళ్లీ కలిశారు. 36 సంవత్సరాల తర్వాత లెజెండ్స్ ఇద్దరు #KH234 కోసం తిరిగి జతకట్టారు. ఈ సినిమా ఈ రోజు ఘనంగా ప్రారంభమైంది.ప్రారంభోత్సవం సందర్భంగా విడుదల చేసిన 'బిగిన్ ది బిగిన్' అనే ప్రోమోలో కమల్ హాసన్, ప్రదీప్ శక్తి మధ్య నాయకన్ ఐకానిక్ సీక్వెన్స్ చూపించారు. ఇది చిత్రం గ్రాండ్ లాంచింగ్ వేడుక విజువల్స్ కూడా చూపిస్తుంది.కమల్ హాసన్, మణిరత్నం, ఆర్ మహేంద్రన్, శివ అనంత్‌లు తమ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్ బ్యానర్లపై ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఉదయనిధి స్టాలిన్ రెడ్ జెయింట్ మూవీస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది.ఇద్దరు లెజెండ్స్ కమల్ హాసన్, మణిరత్నంల మ్యాజికల్ కాంబినేషన్ కి ఏఆర్ రెహమాన్ సంగీతం సమకూరుస్తున్నారు. రవి కె చంద్రన్ సినిమాటోగ్రాఫర్, శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్, శర్మిష్ట రాయ్ ప్రొడక్షన్ డిజైన్, అన్బరీవ్ స్టంట్స్ అందించనున్నారు.మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేస్తారు.

# వరుణ్ సందేశ్.. 'చిత్రం చూడర' టీజర్

హీరో వరుణ్ సందేశ్ ప్రస్తుతం ఆర్ఎన్ హర్షవర్ధన్ దర్శకత్వంలో ధనరాజ్, కాశీ విశ్వనాథ్ ఇతర ప్రధాన పాత్రల్లో సస్పెన్స్ థ్రిల్లర్ 'చిత్రం చూడర' చేస్తున్నారు. బిఎమ్ సినిమాస్ బ్యానర్‌పై శేషు మారం రెడ్డి, బోయపాటి బాగ్యలక్ష్మి నిర్మిస్తున్న ఈ సినిమాలో శీతల్ భట్ కథానాయికగా నటిస్తోంది. స్టార్ ప్రొడ్యూసర్ టీజీ విశ్వ ప్రసాద్ ఈ సినిమా టీజర్‌ను లాంచ్ చేశారు.ఇంటి గోడపై కూర్చున్న వరుణ్ సందేశ్, ధనరాజ్, కాశీ విశ్వనాథ్‌ల సస్పెన్స్ ఫేస్ లని ప్రజెంట్ చేయడంతో టీజర్ ప్రారంభమవుతుంది. వరుణ్ సందేశ్, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌కి వీరాభిమాని గా కనిపించారు. వరుణ్ క్రైమ్‌లో ధన్‌రాజ్, కాశీ విశ్వనాథ్ భాగస్వాములు. కోర్ పాయింట్‌ను రివిల్ చేయకుండానే టీజర్ సస్పెన్స్, యాక్షన్ అంశాలతో ఆకట్టుకొని, సినిమాపై క్యూరియాసిటీ క్రియేట్ చేసింది.అత్యున్నత నిర్మాణ విలువలు, సాంకేతిక ప్రమాణాలతో రూపొందుతున్న ఈ చిత్రానికి ధన తుమ్మల సహ నిర్మాత. టాలెంటెడ్ కంపోజర్ రధన్ సంగీతం అందిస్తుండగా, జవహర్ రెడ్డి సినిమాటోగ్రాఫర్ గా, మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్ గా పని చేస్తున్నారు.అల్లరి రవిబాబు, తనికెళ్ల భరణి, రాజా రవీంద్ర, శివాజీరాజా, మీనా కుమారి, అన్నపూర్ణమ్మ కీలక పాత్రలు పోషించారు. నేనింతే ఫేమ్ అదితి గౌతమ్ ఓ ప్రత్యేక పాత్రలో అలరించనుంది. తారాగణం: వరుణ్ సందేశ్, శీతల్ భట్, రవిబాబు, తనికెళ్ల భరణి, రాజా రవీంద్ర, ధనరాజ్, కాశీ విశ్వనాథ్, శివాజీరాజా, మీనా కుమారి, అన్నపూర్ణమ్మ, అదితి గౌతమ్ (స్పెషల్ ఎప్పిరియన్స్), రచ్చ రవి, కెఎ పాల్ రాము, పింగ్ పాంగ్ సూర్య, రైజింగ్ రాజు తదితరులు



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com